ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -286 | పేజీలు - 8 వెల - 03/- | శనివారం 31 జనవరి 2026

## 'ఐగాట్ కర్మయోగి' లో ఏపీ రికార్డు

కోటికి పైగా ఎన్‌రోల్‌మెంట్లు పూర్తి చేసిన తొలి రాష్ట్రంగా ఘనత

ప్రభుత్వ ఉద్యోగుల నిబద్ధతను కొనియాడిన సీఎం చంద్రబాబు

నైపుణ్యం గల పరిపాలన కోసమే ఈ కార్యక్రమమని వెల్లడి

ఈ ఘనతలో ఏపీఎస్‌డీపీఎస్ పాత్రను అభినందించిన సీఎం




2లో.

## రేవంత్ రెడ్డి హార్వర్డ్ కోర్సు పూర్తి..

హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ లో లీడర్ షిప్ కోర్సును పూర్తి చేసుకున్న రేవంత్

సర్టిఫికెట్ అందించిన హార్వర్డ్ అధ్యాపకులు

శిక్షణలో సాధారణ విద్యార్థిలా గడిపిన రేవంత్



2లో.

## శాంతి దిశగా అడుగులు


: జెలెన్‌స్కీకి రష్యా ఆహ్వానం..

రంగంలోకి ట్రంప్

చర్చల కోసం మాస్కో రావాల్సిందిగా జెలెన్‌స్కీకి క్రెమ్లిన్ ఆహ్వానం

యుద్ధాన్ని ముగించేందుకు ట్రంప్ ముమ్మర యత్నాలు

ఉక్రెయిన్ విద్యుత్ కేంద్రాలపై దాడులు ఆపాలని పుతిన్‌కు ట్రంప్ విజ్ఞప్తి



# సంజీవని ఓ విప్లవం

## రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య రికార్డుల డిజిటలైజేషన్ కోసం 'సంజీవని' ప్రాజెక్టుకు శ్రీకారం

**పదేళ్లలో అమరావతి, గుంటూరు, విజయవాడ కలిసిపోతాయి: సీఎం చంద్రబాబు**

**గుంటూరు జీజీహెచ్‌లో మాతాశిశు కేంద్రాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు**

**ఆర్థిక అసమానతలు తగ్గించేందుకే పీ4 కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు వెల్లడి**

గుంటూరు**జనవరి 30, (రిపబ్లిక్ న్యూస్):**
ఎంత ఎత్తుకు ఎదిగినా పుట్టిన గడ్డను మర్చిపోకుండా ప్రవాసాంధ్రులు అందిస్తున్న సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్)లో పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్మించిన 'కానూరి-జింఖానా' మాతాశిశు సంరక్షణ కేంద్రాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ కేంద్రం నిర్మాణం కోసం గుంటూరు మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులుమిగతా 2లో...



# 11 న అసెంబ్లీ ..
# 14న బడ్జెట్!




- ఈ నెల 11 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు... 14న బడ్జెట్!
- నోటిఫికేషన్ జారీ చేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్
- ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగం
- ఫిబ్రవరి 14న వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రి పయ్యావుల
- అదే రోజున వ్యవసాయ బడ్జెట్‌ను సమర్పించనున్న మంత్రి అచ్చెన్నాయుడు
- దాదాపు నాలుగు వారాల పాటు కొనసాగనున్న సమావేశాలు

2లో.



2లో.

## పనిలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**నా వైపు నుంచి ఎలాంటి రాజకీయ సిఫార్సులు రావు: పవన్ కల్యాణ్**

గత ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖను పూర్తిగా నాశనం చేసింది

వేల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపణ

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని స్పష్టీకరణ

# కొలువుదీరిన సమ్మక్క..

**జనసంద్రంగా మారిన వనం**

**వైభవంగా సమ్మక్క గద్దె చేరే ఘట్టం.. పోటెత్తిన భక్తజనం**

**వివిధ రాష్ట్రాల నుంచి పోటెత్తిన లక్షలాది భక్తులు**

**వనదేవతలకు మొక్కులు చెల్లించిన బ్రిటిష్ అధికారి**

**పటిష్ట ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా సాగుతున్న జాతర**

మేడారం,**జనవరి 30, (రిపబ్లిక్ న్యూస్):**
ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతర మూడో రోజైన శుక్రవారం పతాకస్థాయికి చేరింది. వనదేవత సమ్మక్క తల్లి గద్దెపై కొలువుదీరడంతో మేడారం ప్రాంగణం భక్తులతో జనసంద్రంగా మారింది. లక్షలాది మంది భక్తులు భక్తిపారవశ్యంతో అమ్మవార్లను దర్శించుకుంటున్నారు.
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ సహా పలు రాష్ట్రాల నుంచి తరలివచ్చిన భక్తులతో మేడారం కిక్కిరిసిపోయింది. ఆలయ పరిసరాలు, జంపన్న వాగు భక్తులతో నిండిపోయాయి. అమ్మవార్ల దర్శనం కోసం భక్తులుమిగతా 2లో...



## 4 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి

**80శాతం స్థానికులకే ఉద్యోగాలు**

**జేఎన్‌టీయూలో విద్యార్థులతో లోకేశ్ ముఖాముఖి**



కాకినాడ,**జనవరి 30, (రిపబ్లిక్ న్యూస్):**
4 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని.. అందులో 80 శాతం స్థానికులకే ఇస్తామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసి, మందులు అందుబాటులో తెచ్చామన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల తలెత్తుతున్న ఇబ్బందులు తన దృష్టికి వచ్చాయని, త్వరలో పరిష్కారం చేస్తామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. కాకినాడలో పర్యటించిన జేఎన్‌టీయూలో విద్యార్థులతో లోకేశ్ ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాదయాత్ర చేసిన తర్వాత చాలా విషయాలు నేర్చుకున్నానని తెలిపారు. ప్రతి నెలా విద్యార్థులతో మాట్లాడతానని.. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి నెలా మిగతా 2లో...

## ఫామ్‌హౌజ్ విచారణ కుదరదు

**కెసిఆర్‌కు సిట్ షాక్**

**మరోమారు నోటీసులు జారీ**

**ఫామ్‌హౌజ్ విచారణ కుదరదని స్పష్టీకరణ**

**నందినగర్ ఇంట్లోనే విచారిస్తామని వెల్లడి**

హైదరాబాద్,**జనవరి 30, (రిపబ్లిక్ న్యూస్):**
ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బిగ్ షాక్ తగిలింది. సిట్ అధికారులు శుక్రవారం మరోసారి ఆయనకు నోటీసులు ఇచ్చారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కాకుండా హైదరాబాద్‌లోనే కేసీఆర్‌ను విచారించాలని నిర్ణయించారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు అందుబాటులో ఉండాలని తెలిపారు. మిగతా 2లో...



## లడ్డూ వివాదంపై చంద్రబాబు క్లారిటీ ఇవ్వాలి

**తిరుపతి లడ్డూలో జంతు కొవ్వు లేదని ల్యాబ్ నివేదికలు తేల్చాయన్న సజ్జల**

**సీఎం చంద్రబాబు తన ఆరోపణలపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్**

**జనవరి 30, (రిపబ్లిక్ న్యూస్):**
తిరుపతి లడ్డూలో జంతు కొవ్వు కలిపారంటూ చేసిన ఆరోపణలపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టత ఇవ్వాలని వైసీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. తమ పార్టీ హయాంలో లడ్డూలో జంతు కొవ్వు వాడారని చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, లేదా ల్యాబ్ నివేదికల నేపథ్యంలో ఒక నిర్దిష్ట ప్రకటన చేయాలని ఆయన కోరారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూమిగతా 2లో...



# రేవంత్ రెడ్డి హార్వర్డ్ కోర్సు పూర్తి..

## హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ లో లీడర్ షిప్ కోర్సును పూర్తి చేసుకున్న రేవంత్

హైదరాబాద్,**జనవరి 30, (రిపబ్లిక్ న్యూస్):**
రాజకీయాలు, పాలనా వ్యవహారాలతో అనునిత్యం ఎంతో బిజీగా ఉండే తెలంగాణ ముఖ్యమంత్రి అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. అమెరికాలోని ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ లో 'లీడర్ షిప్ ఇన్ ది ట్వంటీ ఫస్ట్ సెంచరీ: కాన్ఫ్లిక్ట్ అండ్ కరేజ్' ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ ను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న రేవంత్ కు హార్వర్డ్ అధ్యాపకులు సర్టిఫికెట్ ప్రదానం చేశారు. అధికారంలో ఉండగానే ఈ సర్టిఫికెట్ పొందిన తొలి భారతీయ ముఖ్యమంత్రిగా రేవంత్ చరిత్ర సృష్టించారు. ఈ ప్రోగ్రామ్ లో ప్రపంచ వ్యాప్తంగా 20కి పైగా దేశాల నుంచి 62 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జనవరి 25న ఈ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ ప్రారంభమయింది. ప్రతి రోజు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సుదీర్ఘంగా క్లాసులు జరిగాయి. ఈ శిక్షణలో రేవంత్ సాధారణ విద్యార్థిలా గడిపారు. 21వ శతాబ్దంలో ప్రపంచానికి ఎదురయ్యే సవాళ్లు, నాయకత్వ మెళకువలు, సంక్షోభ పరిస్థితులను ధైర్యంగా ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై కేస్ స్టడీలు, గ్రూప్ ప్రాజెక్టుల ద్వారా వీరికి శిక్షణ కొనసాగింది. మంచు తుపాను కారణంగా అక్కడి ఉష్ణోగ్రతలు −24 డిగ్రీలకు పడిపోయినప్పటికీ... విరామం తీసుకోకుండా రేవంత్ క్లాసులకు హాజరయ్యారు.

# శాంతి దిశగా అడుగులు

## చర్చల కోసం మాస్కో రావాల్సిందిగా జెలెన్స్కీకి క్రెమ్లిన్ ఆహ్వానం

హైదరాబాద్,**జనవరి 30, (రిపబ్లిక్ న్యూస్):**
దాదాపు నాలుగేళ్లుగా సాగుతున్న రష్యా–ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికేందుకు అంతర్జాతీయ వేదికలపై దౌత్య ప్రయత్నాలు తుది దశకు చేరుకున్నాయి. రష్యా ప్రభుత్వం మరోసారి ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్స్కీని శాంతి చర్చల కోసం మాస్కో రావాల్సిందిగా ఆహ్వానించింది. ఈ మేరకు క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ గురువారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేశారు.
అయితే, జెలెన్స్కీ గతంలోనే ఇలాంటి ఆహ్వానాన్ని తిరస్కరించారు. ప్రతిరోజూ క్షిపణి దాడులు చేస్తున్న దేశ రాజధానికి తాను వెళ్లలేనని, చర్చలు జరగాలంటే పుతిన్ 'కీవ్'కు రావాలని డిమాండ్ చేశారు. తాజా ఆహ్వానంపై ఉక్రెయిన్ ఇంకా అధికారికంగా స్పందించలేదు.
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ యుద్ధాన్ని ముగించడమే లక్ష్యంగా చేపట్టిన దౌత్యవేత్తల చర్చలు అబుదాబిలో సాగుతున్నాయి. గత వారాంతంలో జరిగిన మొదటి రౌండ్ చర్చలు 'నిర్మాణాత్మకంగా' సాగాయని, ఫిబ్రవరి 1వ తేదీన రెండో రౌండ్ చర్చలు జరగనున్నాయని అధికారులు తెలిపారు. "చాలా మంచి పరిణామాలు జరుగుతున్నాయి" అని ఈ చర్చల పురోగతిపై ట్రంప్ స్వయంగా ట్వీట్ చేయడం విశేషం.ఉక్రెయిన్‌లో ప్రస్తుతం మైనస్ డిగ్రీల చలి తీవ్రంగా ఉంది. ఈ పరిస్థితుల్లో లక్షలాది మంది ప్రజలు అంధకారంలో మగ్గిపోవడంతో, మానవతా దృక్పథంతో విద్యుత్ గ్రిడ్లపై దాడులు ఆపాలని ట్రంప్ చేసిన విజ్ఞప్తికి రష్యా సూత్రప్రాయంగా అంగీకరించినట్లు తెలుస్తోంది. దీనిపై రష్యా నేరుగా స్పందించనప్పటికీ, వారం రోజుల పాటు 'హ్యూమానిటేరియన్ పాజ్' (మానవతా విరామం) ఇచ్చే అవకాశం ఉందని వైట్ హౌస్ వర్గాలు వెల్లడించాయి.శాంతి ఒప్పందం దిశగా అడుగులు పడుతున్నా, కొన్ని అంశాల్లో ప్రతిష్టంభన కొనసాగుతోంది. అలాగే, రష్యా ఆక్రమించిన సుమారు 20 శాతం ఉక్రెయిన్ భూభాగాల (ముఖ్యంగా డోనెట్స్క్ రీజియన్) భవిష్యత్తుపై ఏకాభిప్రాయం కుదరడం లేదు. యుద్ధం తర్వాత ఉక్రెయిన్‌కు అమెరికా ఇచ్చే భద్రతా హామీల పట్ల రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. జపోరిజియా అణు ప్లాంట్ నియంత్రణ ఎవరి దగ్గర ఉండాలనేది ఇప్పటికీ వివాదాస్పదంగానే ఉంది.

# 'ఐగాట్ కర్మయోగి' లో ఏపీ రికార్డు

## కోటికి పైగా ఎన్‌రోల్‌మెంట్లు పూర్తి చేసిన తొలి రాష్ట్రంగా ఘనత

ప్రభుత్వ ఉద్యోగుల నైపుణ్యాలను పెంచే 'ఐగాట్ కర్మయోగి' పోర్టల్‌లో ఆంధ్రప్రదేశ్ సరికొత్త రికార్డు సృష్టించడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఇది అద్భుతమైన వార్త అని, ప్రభుత్వ ఉద్యోగులు నిరంతర అభ్యాసంపై చూపుతున్న నిబద్ధతకు ఈ ఘనత నిదర్శనమని ఆయన అన్నారు. నైపుణ్యం, చురుకుదనం, భవిష్యత్ అవసరాలకు తగ్గట్టుగా పరిపాలనను నిర్మించడమే తమ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు.ఐగాట్ కర్మయోగి ప్లాట్‌ఫామ్‌పై కోటికి పైగా కోర్సు ఎన్‌రోల్‌మెంట్లు, 80 లక్షలకు పైగా కోర్సుల పూర్తితో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో నిలిచింది. రాష్ట్రంలోని ఉద్యోగులు మొత్తం 4,290 కోర్సులలో ఈ శిక్షణ పూర్తిచేశారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా ముందుకు నడిపిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక సంస్థను సీఎం ప్రత్యేకంగా అభినందించారు.కేంద్ర ప్రభుత్వం సైతం ఆంధ్రప్రదేశ్ సాధించిన ఈ ఘనతను ప్రశంసించింది. ఉద్యోగుల సామర్థ్యాన్ని పెంచడం ద్వారా పౌర సేవలపై సానుకూల ప్రభావం చూపడంలో రాష్ట్రం ముందుందని కొనియాడింది. ఏపీ సాధించిన ఈ విజయం దేశంలోని ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొంది. ఉద్యోగులకు శిక్షణ ఇచ్చి వారి సామర్థ్యాన్ని పెంపొందించడంలో రాష్ట్ర ప్రభుత్వం చూపిస్తున్న నిబద్ధతకు ఇది నిలువుటద్దమని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# 11 న అసెంబ్లీ .. 14న బడ్జెట్!

ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. 16వ శాసనసభ ఐదో సమావేశాలను ఫిబ్రవరి 11వ తేదీ నుంచి నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ అసెంబ్లీని సమావేశాలపై నోటిఫికేషన్ జారీ చేశారు. ఫిబ్రవరి 11న ఉదయం 10 గంటలకు అమరావతిలోని వెలగపూడిలో ఉన్న అసెంబ్లీ హాలులో ఉభయ సభలను (శాసనసభ, శాసనమండలి) ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించడంతో ఈ సమావేశాలు అధికారికంగా ప్రారంభం కానున్నాయి.గవర్నర్ ప్రసంగం అనంతరం, సభలో ఆయనకు ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతుంది. ఫిబ్రవరి 12న ఈ తీర్మానంపై చర్చ ప్రారంభం కానుండగా, ఫిబ్రవరి 13న ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ చర్చకు సమాధానం ఇస్తారు.ఈ సమావేశాల్లో అత్యంత కీలకమైన 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను ఫిబ్రవరి 14న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సభలో ప్రవేశపెట్టనున్నారు. అదే రోజున వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్‌ను సమర్పిస్తారు. దాదాపు నాలుగు వారాల పాటు ఈ సమావేశాలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ వార్షిక బడ్జెట్‌కు శాసనసభ ఆమోదం పొందడం ఈ సమావేశాల ప్రధాన ఉద్దేశం.

# ఫామ్‌హౌజ్ విచారణ కుదరదు

**(మొదటి పేజి తరువాయి)**
కాగా, నిన్న( గురువారం) సిట్ అధికారులు కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి సిట్ అధికారులు వెళ్లి నోటీసులు అందజేశారు. శుక్రవారం మధ్యాహ్నం 3:00 గంటలకు విచారణకు అందుబాటు లో ఉండాలని నోటీసులో స్పష్టం చేశారు. ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ లోనే విచారించాలన్న కేసీఆర్ అభ్యర్థనను సిట్ తిరస్కరించింది. హైదరాబాద్ నందినగర్లోని నివాసంలో అందుబాటులో ఉండాలని కేసీఆర్ కు సూచించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరుకావాలని జనవరి 29న 160 సీఆర్ పీసీ కింద సిట్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్ ఫామ్ హౌస్ లో ఉండగా..బంజారాహిల్స్ లోని నందినగర్ లో ఆయన నివాసంలో అధికారులు నోటీసులు అందించారు. జనవరి 30న మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు హాజరుకావాలని తెలిపారు. అయితే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో విచారణకు హాజరుకాలేనని సిట్ అధికారులకు కేసీఆర్ లేఖ రాశారు. ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ లోనే విచారించాలని అధికారులకు సూచించారు. అలాగే భవిష్యత్ లోనే ఎలాంటి నోటీసులైనా..ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ అడ్రస్ కే పంపాలని విన్నవించారు. అయితే కేసీఆర్ వినతిపై న్యాయనిపుణులతో చర్చించిన సిట్ ఫామ్ హౌస్ లోనే విచారించాలన్న అభ్యర్థనను తిరస్కరించింది. అలాగే ఫిబ్రవరి 1న మధ్యాహ్నం 3గంటలకు బంజారాహిల్స్ నందినగర్లోని కేసీఆర్ నివాసంలో విచారిస్తామని నోటీసు జారీ చేసింది. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల కారణంగా విచారణను వాయిదా వేయాలని కోరారు. మరో రోజు విచారణకు పిలిస్తే తప్పకుండా హాజరవుతానని, విచారణ కోసం వేరే తేదీ నిర్ణయించాలని సిట్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. కేసీఆర్‌ను ఎక్కడ విచారించాలనే దానిపై సిట్ అధికారులు ఈ రోజు సమావేశం నిర్వహించి, న్యాయ నిపుణులతో చర్చించారు. ఈ నేపథ్యంలోనే కేసీఆర్‌ను ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కాకుండా హైదరాబాద్‌లోనే విచారించాలని నిర్ణయించారు.

# లడ్డూ వివాదంపై చంద్రబాబు క్లారిటీ ఇవ్వాలి

**(మొదటి పేజి తరువాయి)**
ఈ వ్యాఖ్యలు చేశారు.తిరుపతి లడ్డూలో ఎలాంటి జంతు కొవ్వు లేదని ల్యాబ్ నివేదికలు స్పష్టంగా తేల్చి చెప్పాయని సజ్జల అన్నారు. ఈ అంశంపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయని, దీనిని తీవ్రంగా పరిగణించాలని అన్నారు. ముఖ్యమంత్రి వంటి ఉన్నత పదవిలో ఉన్న వ్యక్తి, ఇంత బాధ్యతారహితమైన ప్రకటన చేసినందుకు ఆయనను నిలదీయాలని పేర్కొన్నారు. రెండు జాతీయ ప్రయోగశాలల నుంచి వచ్చిన నివేదికల ఆధారంగా సిట్ ఇచ్చిన రిపోర్ట్‌లో లడ్డూలో జంతు కొవ్వు లేదని తేలిందని, అయినా ఈ అంశాన్ని రాజకీయం చేయడానికి చంద్రబాబు ప్రయత్నించారని విమర్శించారు. ఈ వ్యవహారంలో అప్పటి టీటీడీ చైర్మన్ లేదా బోర్డు సభ్యుల ప్రమేయం ఉన్నట్లు సిట్ నివేదికలో ఎక్కడా పేర్కొనలేదని సజ్జల గుర్తుచేశారు. ఇది తమకు క్లీన్‌చిట్ లాంటిదని, ఈ ఆరోపణలు న్యాయపరమైన పరిశీలనకు లోబడి ఉంటాయని తెలిపారు. వాస్తవాలు అంగీకరించకుండా, చంద్రబాబు, ఆయన ప్రచార యంత్రాంగం ఇప్పటికీ తమ తప్పును కప్పిపుచ్చుకోవడానికి 2019–24 మధ్య కాలంలోనే అవకతవకలు జరిగాయని నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.చంద్రబాబు వ్యాఖ్యల వల్లే ఈ మొత్తం విచారణ మొదలైందని, భక్తుల మనోభావాలు దెబ్బతిన్నందున ఆయన దీనిపై కచ్చితంగా వివరణ ఇవ్వాలని సజ్జల అన్నారు. "నెయ్యి సేకరణకు సంబంధించి ఇప్పటికే ఒక పటిష్టమైన వ్యవస్థ ఉంది. మేము దానిని మరింత మెరుగుపరిచాం. నాణ్యతా నియంత్రణ చర్యలను కఠినతరం చేసి, నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా లేని ఉత్పత్తులను తిరస్కరించాం. వ్యవస్థలో ఆధునికతను తీసుకొచ్చాం. కానీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం కేవలం 2019–24 కాలాన్ని, కొన్ని లావాదేవీలను మాత్రమే ఎంచుకుని విమర్శించడం వారి రాజకీయ దురుద్దేశాన్ని స్పష్టం చేస్తోంది. ఆ కంపెనీలు, కాంట్రాక్టర్లు అంతకు ముందు నుంచే ఉన్నారు. పేర్లు మారినా, సరఫరాదారులు వారే" అని సజ్జల వివరించారు.

# 4 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి

**(మొదటి పేజి తరువాయి)**
నిర్వహిస్తామని తెలిపారు. తాను చిన్నప్పుడు బట్టీ పట్టి చదవలేదని, పాఠం మొత్తం విని నేర్చుకునేవాడినని గుర్తుచేశారు. కుంభమేళా కార్యక్రమం చూసి క్రౌడ్ మేనేజ్‌మెంట్ నేర్చుకున్నానని తెలిపారు. 'డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను మొదటిసారి హైదరాబాద్‌లో చంద్రబాబు ఇంటికి భోజనానికి పిలిచినప్పుడు చూశాను. ఆ తర్వాత రాజమండ్రి సెంట్రల్ జైలు వద్ద చంద్రబాబును అరెస్టు చేసిన సమయంలో మా కుటుంబానికి అండగా నిలబడ్డారు. కష్టకాలంలో తోడుగా వచ్చిన వారిని ఎప్పుడూ మరచిపోకూడదు. మీరు కూడా ఈ విషయం గుర్తుంచుకోవాలి' అని విద్యార్థులకు మంత్రి నారా లోకేశ్ సూచించారు. కులం, మతం, ప్రాంతం పేరుతో కొంతమంది గొడవలు పెడుతున్నారని, ఏ కుటుంబంలో పుడతామో ఎవరి చేతుల్లోనూ ఉండదని చెప్పారు. కెమికల్ ఇంజనీరింగ్ మంచి కోర్సు అని, భవిష్యత్తులో అనకాపల్లిలో కెమికల్ ఫార్మా కంపెనీలు పెడతామని లోకేశ్ తెలిపారు. త్వరలో రాష్ట్రానికి 760 కంపెనీలు తీసుకొస్తున్నామని, అగ్రికల్చర్ ఎంత ముఖ్యమో..



పరిశ్రమలు కూడా అంతే ముఖ్యమని మంత్రి నారా లోకేశ్ అన్నారు. దావోస్ వెళ్లి వచ్చిన తర్వాత విశాఖపట్నంలో చాలా కంపెనీలకు శంకుస్థాపన చేశామని చెప్పారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి ఆసక్తికర సమాధానం ఇచ్చారు. 'మీరెప్పుడైనా క్లాస్‌లకు బంక్ కొట్టారా?' అని విద్యార్థులు అడగగా, లోకేశ్ నవ్వుతూ 'తాను ఎప్పుడు బంక్ కొట్టలేదు' అని సమాధానమిచ్చారు. తాను ఎంబీఏ చదువుతున్న సమయంలో 90శాతం అటెండెన్స్ ఉందని, తన భార్య బ్రాహ్మణికి 100 శాతం అటెండెన్స్ ఉందని ఆయన చెప్పారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా సంభాషించిన లోకేశ్.. వారి సందేహాలను నివృత్తి చేశారు.

# సంజీవని ఓ విప్లవం

**(మొదటి పేజి తరువాయి)**
ఏకంగా రూ.100 కోట్లు విరాళంగా సమకూర్చగా, ప్రభుత్వం పరికరాలు, ఫర్నిచర్ కోసం మరో రూ.27 కోట్లు వెచ్చించింది.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ, "సంపాదించిన దానిలో కొంత సమాజ సేవకు కేటాయించినప్పుడు కలిగే సంతృప్తి మాటల్లో చెప్పలేనిది. సమాజంలో ఇంకా మంచితనం మిగిలే ఉందని ప్రవాసాంధ్రులు నిరూపించారు. సాధారణంగా దశాబ్దాల క్రితం విదేశాలకు వెళ్లి స్థిరపడిన వారు జన్మభూమిని మరచిపోతారు. కానీ మీరు చదువుకున్న కళాశాలను గుర్తుపెట్టుకుని 1981లోనే జింఖానా సంస్థను ఏర్పాటు చేసి ఇంత పెద్ద ఎత్తున సాయం చేయడం అభినందనీయం. భవన నిర్మాణంతో పాటు, భవిష్యత్తులో దాని నిర్వహణకు ఆటంకాలు రాకుండా బ్యాంకులో కొంత సొమ్ము డిపాజిట్ చేయడం మీ ముందుచూపునకు నిదర్శనం" అని ప్రశంసించారు.

**పేదల అభ్యున్నతికే 'పీ4'**

రాష్ట్రంలో ఆర్థిక అసమానతలను తగ్గించే లక్ష్యంతోనే తాను 'పీ4' (ప్రజా భాగస్వామ్యంతో పేదరికంపై గెలుపు) కార్యక్రమాన్ని తీసుకొచ్చానని ముఖ్యమంత్రి వివరించారు. "కేంద్ర ప్రభుత్వం రహదారులు, విమానాశ్రయాల వంటి మౌలిక సదుపాయాల కోసం పీ4 మోడల్‌ను ప్రోత్సహిస్తోంది. కానీ నేను పేదల అభ్యున్నతి కోసం పీ4ను అమలు చేస్తున్నాను. పేదలు సంపాదించే స్థాయికి చేరితేనే సమాజంలో ఆర్థిక వ్యత్యాసాలు తగ్గుతాయి. చదువు అనేది ఒక గేమ్ ఛేంజర్. అంబేద్కర్, అబ్దుల్ కలాం వంటి మహనీయులు ఆర్థిక సాయంతోనే ఉన్నత స్థాయికి చేరారు. పీ4 కార్యక్రమం ద్వారా ఇప్పటికే 10.42 లక్షల మందిని లక్షా 2 వేల మంది దాతలు దత్తత తీసుకున్నారు. ప్రవాసాంధ్రులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములై పేదలకు అండగా నిలవాలి" అని పిలుపునిచ్చారు.

**అమరావతిపై దార్శనికత.. అభివృద్ధిపై ధీమా**

రానున్న పదేళ్లలో గుంటూరు, అమరావతి ప్రాంతాల రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. "గుంటూరు, మంగళగిరి, విజయవాడ కార్పొరేషన్లు కలిసిపోతాయి. 182 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు రానుంది. అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా నిర్మించాలన్నది నా లక్ష్యం. ఒకప్పుడు సైబరాబాద్ నిర్మించాం, ఇప్పుడు అమరావతిలో 'క్వాంటమ్ వ్యాలీ'కి శ్రీకారం చుడుతున్నాం. 2047 నాటికి స్వర్ణాంధ్ర లక్ష్య సాధనతో ముందుకు వెళుతున్నాం" అని అన్నారు. 1995లో తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చామని, నేడు దేశం విద్యుత్ రంగంలో అగ్రగామిగా నిలవడం గర్వకారణమని పేర్కొన్నారు.

**ఆరోగ్య సేవల్లో 'సంజీవని' విప్లవం**

టెక్నాలజీని ఉపయోగించి పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో 'సంజీవని' ప్రాజెక్టును ప్రారంభించామని చంద్రబాబు తెలిపారు. "ఈ ప్రాజెక్టు ద్వారా ప్రజలందరి ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేస్తాం.



ఇప్పటికే కుప్పంలో పైలట్ ప్రాజెక్టు పూర్తయింది. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి దేశానికే ఆదర్శంగా నిలుస్తాం. 2026 నాటికి 72 లక్షల మంది రోగుల డేటాను సేకరించి, రియల్ టైమ్ మానిటరింగ్ చేస్తాం. త్వరలో ఎయిర్ అంబులెన్సులు, 2026 నాటికి డ్రోన్ అంబులెన్సులు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం" అని వివరించారు.

**దాతృత్వానికి నిలువుటద్దం**

గుంటూరు మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థుల దాతృత్వాన్ని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. 2.69 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 5 అంతస్తులుగా నిర్మించిన ఈ కేంద్రంలో మొత్తం 600 పడకలు ఉన్నాయి. కేంద్ర మంత్రి, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ రూ.80 కోట్ల వరకు విరాళాలు సేకరించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. డాక్టర్ గవిని ఉమాదేవి (రూ.22 కోట్లు), నళిని–వెంకట్ తేళ్ల (రూ.8 కోట్లు) సహా పలువురు దాతలు భారీగా విరాళాలు అందించారు. నాట్కో ఫార్మా కూడా వివిధ అవసరాల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి సత్యకుమార్, పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన సమ్మక్క..

**(మొదటి పేజి తరువాయి)**
కిలోమీటర్ల పొడవునా బారులు తీరారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రభుత్వ యంత్రాంగం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసింది. జాతర ప్రశాంతంగా సాగుతోందని అధికారులు తెలిపారు.
ఈ జాతరకు ప్రముఖుల తాకిడి కూడా కొనసాగుతోంది. హైదరాబాద్‌లోని బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్ శుక్రవారం మేడారం సందర్శించి, సంప్రదాయ వస్త్రధారణలో తులాభారం మొక్కు చెల్లించుకున్నారు. మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ఆయనకు జాతర ప్రాశస్త్యాన్ని వివరించారు. వీరితో పాటు తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రులు కొండా సురేఖ, భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, జువల్ ఓరం అమ్మవార్లను దర్శించుకున్నారు.
జాతరలో అత్యంత కీలకమైన ఘట్టం గురువారం రాత్రి జరిగింది. చిలకలగుట్ట నుంచి సమ్మక్క తల్లిని గిరిజన సంప్రదాయాల నడుమ మేడారంలోని గద్దెపైకి తీసుకొచ్చారు. సమ్మక్క తల్లి ప్రయాణం ప్రారంభమవగానే, జిల్లా ఎస్పీ గాలిలోకి కాల్పులు జరిపి గౌరవ వందనం సమర్పించారు. అర్ధరాత్రి దాటాక సమ్మక్క తల్లి గద్దెపైకి చేరారు. ఇప్పటికే సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు గద్దెలపై కొలువుదీరగా, సమ్మక్క తల్లి కూడా చేరడంతో భక్తులు వనదేవతలను దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటున్నారు.

# పనిలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

## నా వైపు నుంచి ఎలాంటి రాజకీయ సిఫార్సులు రావు: పవన్ కళ్యాణ్

**జనవరి 30, (రిపబ్లిక్ న్యూస్):**
"నా వైపు నుంచి ఎలాంటి రాజకీయ ఒత్తిడులు గానీ, సిఫార్సులు గానీ ఉండవు. కష్టపడి పనిచేసే అధికారులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు... ప్రతి అధికారి నిబంధనలకు లోబడి మాత్రమే పని చేయాలి" అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. పనిలో అలసత్వాన్ని, నిర్లక్ష్యాన్ని ఏ మాత్రం సహించేది లేదని, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైనా కఠినంగా వ్యవహరిస్తామని ఆయన గట్టిగా హెచ్చరించారు. గత ప్రభుత్వంలో పనిచేసిన కొంతమంది అధికారులు ఇంకా పాత నాయకులతో సంబంధాలు కొనసాగిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, ప్రభుత్వ పాలసీల అమలులో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు.ప్రజల సంతోషం, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రభుత్వ ఆశయాలను ప్రజలకు చేరవేయడంలో అధికారులు చిత్తశుద్ధితో, జవాబుదారీతనంతో వ్యవహరించాలని పవన్ కళ్యాణ్ కోరారు. శుక్రవారం నాడు విశాఖపట్నం కలెక్టరేట్‌లో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్ డబ్ల్యూ ఎస్, ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం, పల్లెపండగ 1.0, 2.0, జల్ జీవన్ మిషన్ వంటి పథకాల పురోగతిపై ఆరా తీశారు. లక్ష్యాలను ఎందుకు పూర్తి చేయలేకపోయారనే దానిపై అధికారుల నుంచి వివరణ తీసుకున్నారు.ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం ప్రతి అడుగులో ప్రజలకు మంచి చేయాలన్న లక్ష్యంతో ఉంది. నాకు చప్పట్లు, పొగడ్తలు అవసరం లేదు. పని మాత్రమే కావాలి. ఉన్నత స్థాయి అధికారి నుంచి ఫీల్డ్ అసిస్టెంట్ వరకు ప్రతి ఒక్కరు నిబద్ధతతో పనిచేయాలి" అని అన్నారు.గత ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. "గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది. పంచాయతీల్లో స్వపరిపాలనకు చోటు లేకుండా చేసి, ఆర్థిక క్రమశిక్షణ లేకుండా వేల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది. జల్ జీవన్ మిషన్ లక్ష్యాలను నీరుగార్చి, రూ.4 వేల కోట్లు దుర్వినియోగం చేశారు. పనులు చేసినట్టు రికార్డులు సృష్టించారు గానీ, ఒక్క ఇంటికి కూడా నీరు ఇచ్చిన దాఖలాలు లేవు" అని ఆరోపించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ, వ్యవస్థలను బలోపేతం చేస్తూ ముందుకు వెళుతున్నామని తెలిపారు.పంచాయతీరాజ్ శాఖను ప్రభావవంతమైన శాఖగా తీర్చిదిద్దేందుకు సంస్కరణలు అమలు చేస్తున్నామని, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న 10 వేల ప్రమోషన్లను ఎలాంటి ప్రలోభాలకు తావులేకుండా పూర్తి చేసి తమ చిత్తశుద్ధిని చాటుకున్నామని పవన్ గుర్తుచేశారు. ఉమ్మడి కడప జిల్లాలో ఓ ఎంపీడీవోపై దాడి జరిగితే స్వయంగా వెళ్లి భరోసా ఇచ్చామని, ఉద్యోగులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కష్టపడుతున్నామని, కేంద్రం నుంచి నిధులు సాధిస్తున్నామని, తమ కష్టానికి సార్ధకత చేకూరేలా అధికారులు పనిచేయాలని పిలుపునిచ్చారు.






# రోడ్డు భద్రతపై వినూత్న అవగాహన



**క్లాక్‌టవర్ సెంటర్‌లో ఫ్లాష్ మాబ్‌తో ప్రజల్లో చైతన్యం**

**నృత్య రూపంలో అర్థమయ్యేలా ఫ్లాష్ మాబ్**

**జిల్లా ఎస్పీ నేతృత్వంలో రోడ్డు భద్రతపై కార్యక్రమం నిర్వహణ**

**అనంతపురం క్రైమ్, జనవరి 30, (రిపబ్లిక్ న్యూస్):**
రోడ్డు ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన "రోడ్డు సేఫ్టీ మిషన్ "కార్యక్రమంలో భాగంగా ఈరోజు లిజిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ ఐపిఎస్ నేతృత్వంలో అనంతపురం క్లాక్ టవర్ సెంటర్ వద్ద ఆకట్టుకునే విధంగా ఫ్లాష్‌మాబ్ అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రత నిబంధనలు పాటించాల్సిన అవసరాన్ని ప్రజలకు పాట, నృత్య రూపంలో సులభంగా అర్థమయ్యేలా వివరించారు.

**ట్రాఫిక్ నిబంధనల అంశాలు పాట రూపంలో ప్రజల్లో అవగాహన**

రోడ్డు ప్రమాదాలకు చెక్ పెట్టాలనే లక్ష్యంతో రూపొందించిన "ఓ అక్క జాగ్రత్తడ ఓ అన్న జాగ్రత్త" అనే ప్రత్యేక గీతానికి, డిస్కవర్ అనంతపురం అనిల్ ఆధ్వర్యంలో చైతన్య స్కూలు విద్యార్థినులు ఉత్సాహభరితమైన డ్యాన్స్ ప్రదర్శన ఇచ్చి ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నారు. "ఫ్లాష్‌మాబ్" ను వీక్షించిన ప్రజలు ఆసక్తిగా నిలబడి కార్యక్రమాన్ని తిలకించగా, రోడ్డు భద్రతపై సందేశం నేరుగా ప్రజల గుండెల్లోకి చేరేలా ఈ కార్యక్రమం కొనసాగింది. హెల్మెట్ వినియోగం, సీట్‌బెల్ట్ తప్పనిసరి, మద్యం సేవించి వాహనాలు నడపొద్దు, అతివేగం నివారణ, ట్రాఫిక్ నిబంధనల పాటింపు వంటి అంశాలు పాట రూపంలో ప్రజల్లో అవగాహన కలిగించాయి. ఇంటి నుండీ బయటికి ద్విచక్ర వాహనంపై వెళ్లే సమయంలో ఆ ఇల్లాలు హెల్మెట్ ధరించమని బ్రతిమిలాడినా పెడచెవిన పెట్టి హెల్మెట్ ధరించకుండా వెళ్లిన కొద్ది సమయంలోనే రోడ్డు ప్రమాదంలో ఆ ఇంటి యజమాని మృత్యువాత పడటం... మరో ఇద్దరి చావుకు కారణమైనట్లు పాటలో ప్రదర్శించిన తీరు అక్కడున్న వారిని ఆలోచింపజేసింది.

**రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం అతివేగం**

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐపీఎస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ఒక్క క్షణంలో ఒక కుటుంబాన్ని అంధకారంలోకి నెట్టేస్తాయన్నారు. ప్రాణాలు పోయిన తర్వాత పశ్చాత్తాపం పనికిరాదని ప్రమాదం జరగకముందే జాగ్రత్త అవసరమన్నారు. ప్రతిరోజూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ , సీట్‌బెల్ట్ వినియోగం లేకపోవడం, ట్రాఫిక్ నిబంధనల నిర్లక్ష్యం వంటివే ప్రధాన కారణాలని తెలిపారు.

**ప్రాణాల విలువ తెలుసుకుని నిబంధనలు పాటించాలి**

చట్టం భయంతో కాకుండా ప్రాణాల విలువ తెలుసుకుని స్వచ్ఛందంగా నిబంధనలు పాటించాలి అని ప్రజలకు సూచించారు."హెల్మెట్ ధరించడం శిక్ష కాదు ... మీ కుటుంబానికి ఇచ్చే భద్రత అని సూచించారు. సీట్‌బెల్ట్ మీ స్వేచ్ఛను కట్టిపడేసేది కాదుడ మీ ప్రాణాలను కాపాడేది" అని స్పష్టంగా వివరించారు.యువత రోడ్డు భద్రతకు ఆదర్శంగా నిలవాలని, ఒక్కరి మార్పు సమాజమంతటిపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. "ఫ్లాష్ మాబ్" వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా సందేశం ప్రజల్లో త్వరగా వ్యాప్తి చెందుతుందని తెలిపారు.

**"ఓ అక్క... ఓ అన్న జాగ్రత్త " పాటగానే కాకుండా జీవన సూత్రంగా అలవర్చుకోండి**

"రోడ్డు భద్రత పోలీసుల బాధ్యత మాత్రమే కాదు. తల్లి, తండ్రి, అన్న, అక్క ప్రతి ఒక్కరి బాధ్యత. 'ఓ అక్క జాగ్రత్తడ ఓ అన్న జాగ్రత్త' అనే ఈ సందేశం పాటగా కాకుండా జీవన సూత్రంగా అలవర్చుకోవాలి" అని ఎస్పీ గారు పిలుపునిచ్చారు. చివరగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడే విధంగా బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని కోరారు. ఇదివరకే జరిగిన రోడ్డు ప్రమాదంలో నుజ్జునుజ్జు అయిన ఫోర్ వీలర్ ను క్లాక్ టవర్ సెంటర్ లో ఈసందర్భంగా ప్రదర్శనలో ఉంచి చిన్న నిర్లక్ష్యం ఎంత పెద్ద ఉపద్రవాన్ని సృష్టించి ఇటు ప్రాణ నష్టం... అటు ఆర్థిక నష్టం కలిగి యాక్సిడెంట్స్ తో కుటుంబాలు ఎలా చిన్నాభిన్న మవుతాయో జిల్లా ఎస్పీ ప్రజలకు వివరించారు.

**వివిధ ఉన్నతధికారులు, పోలీసులు, విద్యార్థులు**

ట్రైనీ ఐ.పి.ఎస్ అధికారి అశ్విని మణిదీప్, అనంతపురం డీఎస్పీ వి. శ్రీనివాసరావు, అనిల్ డిస్కవర్ అనంతపురం, సి.ఐ లు వెంకటేష్ నాయక్, జాకీర్, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, రాజేంద్రనాథ్ యాదవ్ , జగదీష్ , ఎస్సైలు రుష్యేంద్రబాబు, లక్ష్మణరావు, రాంనగర్ చైతన్య పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

**-ఎస్సై సీ.వీ. నరసింహులు**

**చిప్పగిరి, జనవరి, 30, (రిపబ్లిక్ న్యూస్)**



చిప్పగిరి మండలం నేమకల్ గ్రామంలో పౌర హక్కుల పై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై సి.వి. నరసింహులు తెలిపారు, శుక్రవారం రెవెన్యూ సిబ్బందితో కలిసి కార్యక్రమం నిర్వహించారు, ఎస్ఐ సీ.వీ. నరసింహులు మాట్లాడుతూ పౌరుల హక్కులకు భంగం కలిగించడం చట్ట రీత్యా నేరమని ప్రతి ఒక్కరు ఇతరుల హక్కులను భంగం కలిగించకుండా రోజు వారి పనులు చేసుకోవాలని ,కుల, మత, లింగ వివక్షకు వ్యతిరేకంగా, సమానత్వం ప్రాథమిక హక్కులు మరియు చట్టం ముందు అందరూ సమానులే అని తెలిపారు, ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వీరేష్, రవళి, వీఆర్వో వన్నూర్, పోలీస్ సిబ్బంది మురళీ కృష్ణ, శంకర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బైకు ఆటో డి మున్సిపాలిటీ వర్క్ ఇన్స్పెక్టర్ కి గాయాలు



**గుత్తి జనవరి 30 (రిపబ్లిక్ న్యూస్)**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని శుక్రవారం తాడిపత్రి రోడ్డు హెచ్డీఎఫ్ సి బ్యాంకు సమీపంలో నాలుగు గంటల సమయంలో ద్విచక్రవాహనం ఆటో ఒకటికి ఒకటి ఢీకొన్నాయి మున్సిపాలి టీ వర్క్ ఇన్స్పెక్టర్ పి శ్రీనివాసులు తీవ్రంగా గాయపడడంతో గుత్తి ప్ర భుత్వ ఆసుపత్రికి తరలించారు. కాలు కన్నుకు గాయాలు కావడంతో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు.పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

## మహాత్ముని అడుగుజాడలలోనడవాలి

**మహాత్మా గాంధీ 76వ వర్ధంతి ఘనంగా నిర్వహించిన రాయలసీమ శకుంతల**

**కర్నూలు ప్రతినిధి,**
**జనవరి 30,(రిపబ్లిక్ న్యూస్)**



కర్నూలుప్రతి ఒక్కరూ జాతిపిత మహాత్మా గాంధీ అడుగుజాడలలో నడవాలని రాయలసీమ మహిళ సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, జాతీయ బీసీ మహిళ సంఘం రాష్ట్ర కార్యదర్శి, వ× ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ మెంబర్ రాయలసీమ శకుంతల అభిప్రాయ పడ్డారు. మహాత్మాగాంధీ 76వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం అశోక్ నగర్ లోని నిరాశ్రయా వసతి గృహం లో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శకుంతల ప్రసంగిస్తూ మహాత్మా గాంధీ అహింసావాది అని శాంతి, సహనం, ఓర్పు గలవారని బ్రిటీష్ పాలకులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా సహనంతో భరించి చివరకు మనకు స్వాతంత్ర్యం సంపాదించి పెట్టారని అలాంటి మహనీయుల త్యాగాలను భారతజాతి ఎన్నటికీ మరువలేదన్నారు ఈ కార్యక్రమంలోగౌతమి, వసతి గృహం నిరాశ్రయ మహిళలు పాల్గొన్నారు

# సద్గురువుల కృప అపారం

**ఎర్రం శెట్టి ఉమామహేశ్వరరావు ఉద్ఘాటన -డాక్టర్ ఉమర్ ఆలీషా సాహితీ సమితి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం**

**అనంతపురం సాహిత్యం, జనవరి 30, (రిపబ్లిక్ న్యూస్):**
ప్రతి శిష్యుడిపై సద్గురువులు కురిపించే ప్రేమాభిమానాలు అపారమని ప్రముఖ అవధాని ఎర్రం శెట్టి ఉమామహేశ్వరరావు అన్నారు. జిల్లాలో జరుగుతున్న అష్టావధానాలకు విచ్చేసిన ఆయన శుక్రవారం లలిత కళాపరిషత్తులో డాక్టర్ ఉమర్ ఆలీషా సాహితీ సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనానికి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన సద్గురువుల కృపాకటాక్షాల విశిష్టతపై మాట్లాడారు పిఠాపురానికి పరిమితం కాకుండా రాయలసీమ జిల్లాలలో అనంతవాసులు డాక్టర్ ఉమర్ అలీషా సాహిత్య ప్రచారానికి విస్తృతంగా దోహదం చేస్తుండడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో అనంతలో తాను అష్టావధానాలకు,గీతావదానాలకు విచ్చేస్తున్నట్టు వెల్లడించారు.

**నేటి యువత సాహిత్యం పట్ల అభిమానం పెంచుకోవాలి**

డాక్టర్ ఉమర్ ఆలీషా సాహితీ సమితి జిల్లా శాఖ అధ్యక్షులు షేక్ రియాజుద్దీన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ పతికి రమేష్ నారాయణ మాట్లాడుతూ చిన్న వయసులోనే ఉమామహేశ్వర రావు సద్గురువుల అనుగ్రహం ఆదేశంతో గొప్ప అవధానిగా రాణిస్తుండడం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని నేటి యువత భాష పట్ల, సాహిత్యం పట్ల అభిమానం పెంచుకోవాలని సూచించారు. అదేవిధంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి మురళీకృష్ణ, రియాజుద్దీన్ తదితరులు సద్గురువులతో తమకు గల అనుబంధాన్ని స్మరించుకున్నారు. సాహిత్య అభిమానాన్ని పెంచే గ్రంథాల పరిచయం అష్టావధానాలు కవి సమ్మేళనాలు నిర్వహించాలని తీర్మానించినట్టు వెల్లడించారు. అనంతరం ఉమామహేశ్వర్ రావు అవధానిని తెలుగు వెలుగు సంస్థ వ్యవస్థాపకులు టీవీ రెడ్డి, ద్విభాషా కవి డాక్టర్ జూటూరు షరీఫ్,అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ సుంకర రమేష్, సతీష్, కవి డాక్టర్ నగరూరు రసూల్, ఈశ్వర రెడ్డి నాగ శివ, రంగస్థల కళా రత్న వరప్రసాద్ తదితరులు ఘనంగా సన్మానించారు.




# గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసిన ఘనత వైఎస్ జగన్‌దే

**ఉపాధి హామీ పథకానికి గాంధీజీ పేరు తొలగించడం దుర్మార్గం**

**గాంధీజీ 78వ వర్ధంతిలో వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత**

**సచివాలయ వ్యవస్థతో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించాం**



**అనంతపురం క్లాక్ టవర్, జనవరి 30,(రిపబ్లిక్ న్యూస్):**
బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జాతిపిత మహాత్మాగాంధీ చూపిన బాటలో.. ఆయన ఆశయ సాధన కోసం అందరూ కలిసికట్టుగా ముందుకెళ్దామని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో గాంధీజీ 78వ వర్ధంతి సందర్భంగా శింగనమల సమన్వయకర్త శైలజానాథ్, ఎమ్మెల్సీ మంగమ్మ, జెడ్పి చైర్‌పర్సన్ గిరిజమ్మ, మేయర్ వసీం, ఇతర ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ శాంతి, సత్యం, అహింసను ఆయుధాలుగా చేసుకుని మన దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. గాంధీజీ స్ఫూర్తితో ఆ రోజు దేశమంతా ఏకతాటిపైకి వచ్చి ఉద్యమంలో భాగస్వాములయ్యారన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక గాంధీజీ ఏనాడూ పదవులను ఆశించలేదని చెప్పారు. ఈ రోజు కేంద్రంలో అధికారంలో ఉన్న ఏన్డీయే ప్రభుత్వం గాంధీ పేరును కూడా చరిత్ర నుంచి తీసేయాలని చూడడం దుర్మార్గమన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రధాని మోదీ ప్రాతినిథ్యం వహిస్తున్న పార్టీ గానీ ఆర్గనైజేషన్లు గానీ ఆనాడు చొరవ చూపలేదన్నారు. కానీ చరిత్రను మాత్రం వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గాంధీజీ పేరు తొలగించడం దుర్మార్గమని..ఇది తల్లిపాలు తాగి రొమ్ముగుద్దినట్టేనని అన్నారు. గాంధీజీ నేటి తరానికే కాదు భవిష్యత్ తరాలకు కూడా మార్గదర్శకులన్నారు. మహాత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. సచివాలయ వ్యవస్థను తెచ్చి ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించామని గుర్తు చేశారు. జాతి సమగ్రతను, ఐక్యతను నిలబెట్టడానికి తన జీవితాన్ని అర్పించిన మహాత్మా గాంధీ ఈ దేశ పురోగమనానికి ఎప్పుడూ ఓ దిక్సూచిగా నిలుస్తారని కొనియాడారు.

# సునామా జకనీ మాత దేవి మహోత్సవంలో పాల్గొన్న మంత్రి సవితమ్మ

**రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**





**గుత్తి జనవరి 30 (రిపబ్లిక్ న్యూస్)**

అనంతపురం జిల్లా గుత్తి పట్టణం గుత్తి ఆర్ఎస్ లో ఉన్న సునామ జకనీమాత దేవి మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు సవితమ్మ గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివుడు యాదవ్ ముందుగా జకని మాత దేవాలయ కమిటీ వారు ఘన స్వాగతం పలికారు అనంతరం వారు జకని మాత అమ్మవారిని దర్శించుకున్న అనంతరం రాష్ట్ర మంత్రివర్యులు సవితమ్మ గారు మరియు గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గారు మాట్లాడుతూ ఇండియాలోనే జకని మాత దేవాలయం ఎక్కడ లేదు మన



గుంతకల్ నియోజకవర్గం గుత్తి పట్టణంలో జకని మాత దేవాలయం ఉండడం ఇక్కడున్న కటిక సోదరులు చాలా అదృష్టవంతులని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కటిక సోదరులను చాలా ఆదుకుంది అలాగే రాబోయే రోజులలో వారికి పెద్ద పీఠం వేస్తుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎం కే చౌదరి ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ శ్రీనివాసులు పట్టణ ప్రధాన కార్యదర్శి బత్తుల మారుతి ప్రసాద్ మండల అధ్యక్షుడు లక్ష్మి రంగయ్య మండల ప్రధాన కార్యదర్శి సాంబశివయ్య శ్రీపురం సర్పంచ్ రామలింగమయ్య మోడల్ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ పవన్ యాదవ్ కేవి రామకృష్ణ ఎస్ ఎం భాష 16 వ వార్డు ఇంచార్జ్ సరోజమ్మ డీలర్ మద్దిలేటి మాజీ కౌన్సిలర్ సుంకన్న మాజీ సర్పంచ్ సుంకన్న సుధాకర్ గుత్తి పట్టణం మరియు మండల ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది...

# కలెక్టర్ ఆదేశాల మేరకే చిప్పగిరి తాసిల్దార్ పై వచ్చిన ఆరోపణల పై విచారణ



**చిప్పగిరి, జనవరి, 30,( రిపబ్లిక్ న్యూస్)**



చిప్పగిరి నందు శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి ఆదేశాల మేరకే తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్ పై సర్పంచులు, ఉన్నతి అధికారులు తెలపిన పలు ఫిర్యాదులపై విచారణ చేపట్టామని ఆర్డిఓ భరత్ నాయక్ తెలిపారు, స్థానిక సచివాలయంలో ఫిర్యాదు ఇచ్చిన బంటనహల్ సర్పంచ్ సుశీలమ్మ కుమారుడు సురేష్, కుందన్ గుర్తి సర్పంచ్ కొండా పురుషోత్తం, చిప్పగిరి సర్పంచ్ దాసరి గోవింద రాజులు, ఆర్డీవో సమావేశం నిర్వహించి విచారణ చేపట్టారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అల్లా బకాస్, సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు, డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు, ఏవో శ్రీనివాసులు, సచివాలయ డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఏపీవో జుబేర్ అహ్మద్, జూనియర్ అసిస్టెంట్ వీరేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ సాయి అపర్ణ, పాల్గొన్నారు.

# ప్రైవేటు విద్యా సంస్థలలో పనిచేస్తున్న అధ్యాపకుల సమస్యల పరిష్కారం చూపండి

**హక్కుల సాధన కోసం హాజరై జయప్రదం చేయండి**

**ఏ.పి. ప్రైవేటు ఉపాధ్యాయ, అధ్యాపకులు ఐక్య వేదిక -రాష్ట్ర సమన్వయకర్త కె. చెన్నకేశవులు పిలుపు**



**అనంతపురం జనవరి 30, (రిపబ్లిక్ న్యూస్):**

ప్రైవేటు విద్యా సంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం, న్యాయమైన హక్కుల సాధన కోసం సదస్సు నిర్వహించనున్నారు.సోమవారం ఏ.పి. ప్రైవేటు ఉపాధ్యాయ, అధ్యాపకులు ఐక్య వేదిక ఉదయం 10 గంటలకు కడప ప్రెస్ క్లబ్ నందు ఈ సదస్సుకు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న అధ్యాపకులు, ఉపాధ్యాయులందరూ హాజరైన జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

**సామాజిక భద్రత సమస్యలు పట్టిపీడిస్తున్నాయి**

ఈ సందర్భంగా రాష్ట్ర సమన్వయకర్త కె. చెన్నకేశవులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విద్యా సంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల, అధ్యాపకులు దాదాపు 1,50,000 మందికి పైగా ఉన్నారని పేర్కొన్నారు. అందులో భాగంగా ప్రైవేటు ఉపాధ్యాయుల, అధ్యాపకుల కష్టాలు, సమస్యలు కోకొల్లలుగా ఉన్నాయన్నారు. వెట్టి చాకిరి చేస్తున్నా కూడా తగిన వేతనం లేదని, నిబద్ధతతో పనిచేస్తున్నప్పటికీ ఉద్యోగ భద్రత లేదని తీవ్రంగా మండిపడ్డారు. ఏళ్ల తరబడి పనిచేస్తున్నా సామాజిక భద్రత, తీవ్రమైన పని ఒత్తిడి, గౌరవం లేకపోవడం వంటి సమస్యలు పట్టిపీడిస్తున్నాయన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తరగతులు, రికార్డులు, పరీక్షలు, అదనపు పనులు, అడ్మిషన్లతో ఎంతటి ఒత్తిడి ఉన్నా తగిన గుర్తింపు, వేతనం లేనేలేదన్నారు. ఇపిఎఫ్, ఇఎస్ఐ, ఉద్యోగ భద్రత లేకపోవడం వల్ల ఉపాధ్యాయులు ఎప్పుడైనా ఉద్యోగం కోల్పోయే భయంలో జీవిస్తున్నారని సూచించారు.. చిన్నపాటి జ్వరం వచ్చినా వేల రూపాయలు ఖర్చు అవుతోందని, వైద్యం అందని ద్రాక్షలా మారిందని తీవ్ర విమర్శలు చేశారు. ఇఎస్ఐ వైద్య సేవలు కూడా ప్రైవేటు ఉపాధ్యాయులకు అందటం లేదన్నారు పని గంటలు, పని దినాలు, నిర్దిష్టమైన వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, పని గంటలు, పని దినాలు వంటి విధివిధానలు కానీ, చట్టం కానీ లేకపోవడంతో ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు ఎంత ఇస్తే అంత వేతనం తీసుకుంటూ అడిగే హక్కు లేక ఉపాధ్యాయ అధ్యాపకుల శ్రమ దోపిడీకి గురి అవుతున్నారు.

ఇంకా ఎన్నాళ్లని, ఎన్నేళ్లని ఇలా దోపిడీకి గురవుదాం. మనకంటూ ఒక విధివిధాల కోసం చట్టం చేయాలని, ప్రైవేటు ఉ పాధ్యాయ, అధ్యాపకుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని న్యాయమైన హక్కుల కోసం ఒక వేదికపైకి సంఘటితమైన మన హక్కుల కోసం పోరాడుదామని పిలుపునిచ్చారు.కనీస వేతం, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, పని గంటలు, పని దినాలు, సంక్షేమ బోర్డు, ప్రైవేటు విద్యా సంస్థలలో పనిచేసే సిబ్బందికి నియమ నిబంధనలు చట్టం కోసం ఒక వేదికపైకి వచ్చి సంఘటితమై పోరాడుదామన్నారు. ప్రైవేటు విద్యా సంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయ, అధ్యాపకుల కోసం సంఘాన్ని ఏర్పాటు చేసుకుందాం. ప్రైవేటు విద్యా సంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయ, అధ్యాపకులు ఫిబ్రవరి 1న ఆదివారం కడపలో జరిగే 'సదస్సు'కు హాజరై జయప్రదం చేద్దామన్నారు.

# పకడ్బందీ ఏర్పాట్లతో ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు నిర్వహించాలి

**జిల్లాలో 75 కేంద్రాలు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 30)**

ఫిబ్రవరి 23 నుండి మార్చి 24 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీ ఏర్పాట్లతో ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై సమన్వయ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 75 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఇంటర్మీడియట్ జనరల్ విభాగంలో 43,379 మంది విద్యార్థులు (మొదటి సంవత్సరం 23,140, రెండవ సంవత్సరం 20,239) పరీక్షలకు హాజరవుతుండగా, వొకేషనల్ విభాగంలో 5,285 మంది (మొదటి సంవత్సరం 3,271, రెండవ సంవత్సరం 2,014) విద్యార్థులు హాజరవుతున్నట్లు తెలిపారు.అలాగే ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి 2 నుండి మార్చి 13 వరకు జిల్లాలోని 6 కేంద్రాల్లో జరుగుతాయని, ఇందులో 1,359 మంది అభ్యర్థులు పాల్గొననున్నారని వివరించారు.ప్రశ్నాపత్రాల భద్రతకు ఆర్మ్డ్ గార్డులతో పాటు గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, స్టోరేజ్ పాయింట్ నుంచి పరీక్షా కేంద్రాల వరకు పోలీస్ ఎస్కార్ట్ ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పరిసరాల్లోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు.ప్రతి పరీక్షా హాల్‌లో త్రాగునీటి సౌకర్యం, సరిపడా లైటింగ్ ఏర్పాటు చేయాలని, కేంద్రాల పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్లు, అవసరమైన మందులు సిద్ధంగా ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు.విద్యార్థులకు రవాణా ఇబ్బందులు లేకుండా బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ అధికారులను, పరీక్షా కేంద్రాల్లో నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్ఐఓ లాలప్ప, సర్వ శిక్ష అభియాన్ పీఓ లోక్‌రాజ్, డీఈఓ సుధాకర్, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ డీఈఈ నరేష్, 3 టౌన్ ఎస్ఐ పీరయ్య, కలెక్టరేట్ ఏఓ శివరాముడు, అసిస్టెంట్ కమిషనర్ లేబర్ సాంబ శివ, ఏపీ ఎస్పీడీసీఎల్ డీఈ విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 2 లక్షల కోట్లు బడ్జెట్ లో కేటాయించాలి

**రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.వి రమణ డిమాండ్ -వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి**

**అనంతపురం క్లాక్ టవర్, జనవరి 30, (రిపబ్లిక్ న్యూస్):**

రాష్ట్రం విడిపోయి 12 సంవత్సరములు గడుస్తున్నా ఇంతవరకు ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణం కోసం చర్యలు శూన్యమని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.వి రమణ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలో ప్రెస్ క్లబ్ నందు పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు కె.వి రమణమాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ఫిబ్రవరి 1న ప్రవేశపెడుతున్న కేంద్ర బడ్జెట్ లో రెండు లక్షల కోట్లు కేటాయించాలన్నారు. అందులో భాగంగా ఉపాధి హామీ చట్టం-2005 ను యధాతతంగా అమలుపరచాలని, హంద్రీ-నీవా,గాలేరు-నగరి ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా గుర్తించి యుద్ధ ప్రాతిపదికపై పూర్తిచేసి నికరజలాలు కేటాయించాలని "వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక " డిమాండ్ చేస్తుందన్నారు. అదేవిధంగా2014 విభజన చట్టంలో పొందుపరిచిన రూ.14 లక్షల కోట్ల విలువ కలిగిన



అంశాలను పొందుపరచడం జరిగిందని,అందులో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.పోలవరం ప్రాజెక్టును కేంద్రంగా నిర్మించడం,అమరావతి రాజధాని నిర్మాణానికి ఆర్థిక వెసులుబాటు కల్పించాలన్నారు. గెజిట్ నోటిఫికేషన్, సెక్షన్ 95 ప్రకారం విద్యాసంస్థలలో ఉమ్మడి ప్రదేశాల ద్వారా జరిగిన నష్టాన్ని పూడ్చడం,రెండు రాష్ట్రాల మధ్య ఆస్తులను 52:48 రేషియోలో పంచాలని తెలియజేశారు. షెడ్యూల్ 13 ప్రకారం జాతీయ విద్యా సంస్థలను ఏర్పాటు కోసం రూ.11 వేల కోట్లు కేటాయించగి అందులో కేవలం ఎనిమిది మాత్రమే స్థాపించి, మూడు వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని,మిగిలిన వాటిని వెంటనే పూర్తి చేయాలని హెచ్చరించారు.పరిశ్రమలు మౌలిక వసతుల హబ్, ప్రత్యేక ప్యాకేజీ,దుగరాజుపట్నం పోర్ట్, కడప స్టీల్ ప్లాంట్,పెట్రో కారిడార్,ఇండస్ట్రియల్ కార్డార్స్, రైల్వే జోన్,రాపిడ్ రైల్ అండ్ రోడ్ కనెక్టివిటీ, అమరావతి,హైదరాబాదు, మధ్యలో మెట్రో రైల్, విశాఖపట్నం,విజయవాడ, గుంటూరు, తెనాలి,రీజన్. బెంగళూరు,కడప,అమరావతి రైల్వే లైను ఎక్స్టెన్షన్, ఎయిమ్స్ మంగళగిరిలో ఏర్పాటు చేసిన కారణంగా అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాలో ఎయిమ్స్ ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణానికి పూనుకోవాలన్నారు. కార్యక్రమంలో జి.నారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షులు.ఏ శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి సాకే హరి, జిల్లా ఉపాధ్యక్షులు బాబు తదితరులు పాల్గొన్నారు.

# హాస్టళ్లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి

**బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**విద్యార్థుల ఆరోగ్యం పై ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదు**



**అనంతపురం సంక్షేమం, జనవరి 30,(రిపబ్లిక్ న్యూస్):**

హాస్టళ్లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రివర్యులు ఎస్.సవిత సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం జిల్లా గుత్తి పట్టణ కేంద్రంలోని హోటల్ అన్నపూర్ణలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి కుష్బూ కొఠారి, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, హ్యాండ్లూమ్స్ ఏడి వరప్రసాద్, హ్యాండ్లూమ్స్ అభివృద్ధి అధికారి బసవరాజు, తదితరులతో మంత్రి సవిత సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ జిల్లాలోని బీసీ హాస్టళ్లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. హాస్టళ్లలో నివసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన భోజన మెనూ ప్రకారం నాణ్యమైన, శుభ్రమైన భోజనం తప్పనిసరిగా అందించాలని స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని తెలిపారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వచ్చే పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు, వార్డెన్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. హాస్టల్ పరిసరాల్లో పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, వసతి ఏర్పాట్లు, భోజన నాణ్యతపై తరచూ తనిఖీలు నిర్వహించి, ఏవైనా లోపాలు కనిపిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

**జిల్లాలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి**

జిల్లాలో దోబీ ఘాట్ నిర్మాణం, బీసీ భవన్, కాపు భవనాల అభివృద్ధి అంశాలపై బీసీ కార్పొరేషన్ ఈడీ రామసుబ్బారెడ్డితో మంత్రి సవిత చర్చించారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, ప్రారంభమైన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే పామిడి పట్టణంలోని టెక్స్టైల్ పార్క్ అభివృద్ధి అంశంపై హ్యాండ్లూమ్స్ ఏడీతో చర్చించి, చేనేత రంగ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# ప్రాజెక్టు నిర్మాణానికి రూ.9 కోట్ల నిధులు మంజూరు

**నిర్మాణ పనులు ప్రారంభించుటకు కృషిచేయాలి**

**రైతుల సాగునీటి సమస్యను పరిష్కరించండి**

**వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిద్దెకుళ్లాయప్ప డిమాండ్**

**శింగనమల, జనవరి 30, (రిపబ్లిక్ న్యూస్):**

ఎత్తిపోతల పథకం కింద లిఫ్ట్ ఇరిగేషన్ వాటి ద్వారా నియోజకవర్గంలో వివిధ గ్రామాలలో కాలువలను ఏర్పాటు చేసి వాటి ద్వారా చెరువులు, కుంటలలో నింపాలని వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిద్దె కుల్లాయప్ప పేర్కొన్నారు. శుక్రవారం నార్పల మండల కేంద్రంలో నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి వినతి పత్రం అందజేశారు.



**బోరు బావులలో భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయి**

ఈ సందర్భంగా మిద్దె కుల్లాయప్ప మాట్లాడుతూ గత 2018 సం"లో అప్పటి ప్రభుత్వం ఎత్తిపోతల పతకం క్రింద మడుగుపల్లి కనుమ మీద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మించి తద్వారా నార్పల, మడుగుపల్లి, జంగంరెడ్డి పేట, ఎల్లుట్ల, మూగేతిమ్మంపల్లి భూములలో కాలువలు ఏర్పాటు చేసి, ఆ కాలువల ద్వారా సాగునీటి తో చెరువులు, కుంటలు నింపే విధంగా ప్రణాళికా రూపొంచారన్నారు. ఇలా చెరువులు, కుంటలు నీటితో నింపుటవలన పరిసరాలలోని వ్యవసాయ బోరు బావులు లో భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయన్నారు. అప్పట్లో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం దాదాపు రూ.9 కోట్ల నిధులను మంజూరు చేసిందన్నారు. సదరు ప్రాజెక్టు కు ఇరిగేషన్ వారు, నీటిని కూడా కేటాయించటం జరిగిందన్నారు. అయితే నిధుల లేమి వలన ప్రభుత్వం ప్రాజెక్టు పనులు చేపట్టలేదన్నారు. కావున ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ సకాలంలో స్పందించి త్వరితగతిన ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభించుటకు కృషిచేయాలని కోరారు. అనంతరం నార్పల మండల కేంద్రంలో శుక్రవారం రైతుల సాగునీటి విషయమై వైయస్సార్సీపి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిద్దె కుల్లాయప్ప శింగనమల ఎమ్మెల్యే శ్రావణి శ్రీ గారికి వినతిపత్రం సమర్పించారు.

# రాష్ట్ర స్థాయి సన్నాహక సమావేశం నిర్వహణ

## పాల్గొన్న నగర అధ్యక్షులు యం.యం.డి.ఇమామ్ -ఫిబ్రవరి 2న వై.ఎస్.షర్మిలా బండ్లపల్లి రాక





**అనంతపురం ప్రతినిధి, జనవరి 30, (రిపబ్లిక్ న్యూస్):**
మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలా రెడ్డి రాష్ట్ర స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. శుక్రవారం విజయవాడలోని ఆంధ్ర రత్న భవన్ నందు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో సన్నాహక సమావేశం జరిగింది. అందులో భాగంగా పిబ్రవరి 2 నుంచి చేపట్టే ఉపాధి హామీ పరిరక్షణ యాత్రపై నేడు జిల్లా అధ్యక్షులు, జిల్లా ఇంచార్జీలు, నగర అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అనుబంధ విభాగాలతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతపురం జిల్లా బండ్లపల్లి నుంచి చేపట్టే యాత్రను దిగ్విజయం చేసే విధంగా, మగ్రేగా చట్టంతో జరిగే లబ్ధిని, ప్రధాని మోదీ తెచ్చిన వి బి జి రాంజీ చట్టం ద్వారా జరిగే నష్టాన్ని ఉపాధి హామీ పథకం లబ్ధి దారులకు వివరించాలని, రాం జీ చట్టాన్ని రద్దు చేసేలా ఉద్యమ కార్యాచరణ ఉండాలని నాయకత్వానికి దిశా-నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జేడీ శీలం, షేక్ మస్తాన్ వలి, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కొప్పుల రాజు తదితరులు పాల్గొన్నారు.

### వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహించే వారిపై చర్యలు తీసుకోండి

అనంతపురం నగర కాంగ్రెస్ అధ్యక్షులు యం.యం.డి.ఇమామ్ మాట్లాడుతూ ఇటీవల నగర కాంగ్రెస్ అధ్యక్షులుగా తనపై నమ్మకంతో అవకాశం కల్పించడంపై, నగర కాంగ్రెస్ కమిటీని బలోపేతం చేసే దిశగా శక్తి వంచన లేకుండా అహర్నిశలు కృషి చేస్తానని తెలియజేస్తూ ఏపీసీసీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలా రెడ్డి గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఫిబ్రవరి 2న బండ్లపల్లిలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమయ్యే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర విజయవంతం కొరకు పలు విషయాలను ఎపిసీసీ అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిలా రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. కమ్యూనిస్టు పార్టీలను, రైతు, కార్మిక సంఘాలను ఆహ్వానిస్తూ ఉపాధి హామీ పథకం ద్వారా విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగుల పరిస్థితుల సమస్యలపై, ఉపాధి హామీ కూలీల పరిస్థితుల పై గళాన్ని వినిపించాలని కోరారు. జిల్లాలో డిసిసి, సిటీ అధ్యక్షుల ఆదేశాలను పాటించేలా పార్టీ శ్రేణులకు తగు సూచనలు జారీచేయాలని, డిసిసి జిల్లా, నగర అధ్యక్షుల ఆదేశాలకు వ్యతిరేకంగా ఫోటోలు లేకుండా, పిలుపు లేకుండా ఇష్టానుసారం కార్యక్రమాలు నిర్వహించే వారి పై పార్టీ పరంగా క్రమ శిక్షణ చర్యలు తీసుకోవాలని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాలపై ఆమె స్పందిస్తూ వారీ వివరాలు తనకు అందజేయాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏపీసీసీ నుండి త్వరలోనే డిసిసి జిల్లా, నగర అధ్యక్షులకు తగు ఆదేశాలు జారీ చేస్తామని ఏపీసీసీ అధ్యక్షురాలు తెలియజేయడం డిసిసి జిల్లా, నగర అధ్యక్షులు హర్షం వ్యక్తం చేశారు.

# జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన కు ప్రత్యేక కృషి

**-బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం**

**-జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి పి. విజయ**




**ఎమ్మిగనూరు, జనవరి, 30, రిపబ్లిక్ న్యూస్):**జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన కు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి పి. విజయ పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బాల్య వివాహ ముక్త భారత్ నవంబర్ 27 నుండి మార్చి 8వ తేదీ వరకు నిర్వర్తిస్తున్న వంద రోజుల ప్రణాళికలో లో భాగంగా డివిజన్ స్థాయిలో శుక్రవారం ఎమ్మిగనూరు మండలం గుడికల్ గ్రామంలోని రైతు భరోసా కేంద్రం లో ఎమ్మిగనూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బాల్య వివాహ నిర్మూలనపై రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి పి విజయ మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం అని తెలిపారు.. బాల్య వివాహాలు జరిపితే, అమ్మాయిని తీసుకువెళ్లి, బాల సదనం లో ఉంచి, 18 ఏళ్లు నిండిన తర్వాతనే తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలు చేస్తే పెళ్ళి చేసిన తల్లిదండ్రులకే కాదు, పెళ్ళిచూపులకు తీసుకువచ్చిన మధ్యవర్తితో మొదలుకుని పెళ్ళి చేసిన పురోహితుడు, ఫంక్షన్ హాల్ ఓనర్, పెళ్లి కార్డులు ముద్రించిన ప్రచురణకర్త , పెళ్లికి వచ్చిన అతిథులు అందరూ కూడా చట్టప్రకారం శిక్షకు అర్హులే అని తెలిపారూ. మండల స్థాయిలో తహసీల్దార్ బాల్య వివాహాల నిరోధక అధికారి గా వ్యవహరిస్తారని, గ్రామస్థాయిలో ఉన్న బాల్య వివాహ నిషేధ అధికారులు పంచాయతీ సెక్రెటరీ, విఆర్ఓ మహిళ పోలీసులు కచ్చితంగా +.రా.31 ప్రకారము తమ విధులను నిర్వర్తించాలన్నారు.. గ్రామస్థాయిలో బాలబాలికల తల్లిదండ్రులు చదివించుకోలేని స్థితిలో ఉన్న బాలలకు విద్యా, వసతి, పునరావాసము కల్పించడానికి జిల్లా స్థాయిలో రెండు బాలసదనాలు ఉన్నాయని, ఇలాంటి వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.డి.ఎస్.పి భార్గవి మాట్లాడుతూ చిన్న వయసులో బాల్య వివాహాలు చేయడము వల్ల బాలికల బంగారు భవిష్యత్తుకు ఆటంకం ఏర్పడుతుందన్నారు. . ముఖ్యంగా బాల్య వివాహాలు చేయడానికి తల్లిదండ్రులు ప్రయత్నాలు మొదలుపెట్టే క్రమంలోనే ముందుగానే సమాచారం ఇవ్వడం వల్ల వెంటనే తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి బాల్య వివాహాలు వారు చేయకుండా నిలుపుదల చేయవచ్చని తెలిపారు.. ఈ సమాచారం ముందుగా తెలపడం వల్ల బాలికలను రక్షించడానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ బాల్య వివాహం వల్ల వచ్చే అనర్థాల, ఇబ్బందులు, ఆ బాలికలు ఎదుర్కొనే శారీరక మరియు మానసిక ఇబ్బందుల గురించి వివరించారు.. చిన్న వయసులో బాల్యవివాహాలు చేస్తే లక్ష రూపాయలు జరిమాలతో పాటు రెండు సంవత్సరాల పాటు జైలు శిక్ష ఉంటుందని , కావున అమ్మాయికి కచ్చితంగా 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తి కావాలన్నారు. బాల్య వివాహాలను నివారించేందుకు .

ఆర్ బి ఎస్ కె డిస్టిక్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడము చాలా చట్ట విరుద్ధమని, తెలిపారు. సమాజంలో ఆడ మగ అనే భేదం లేకుండా చూడాలన్నారు.

అనంతరం మహిళా పోలీస్ సిఐ విజయలక్ష్మి మాట్లాడుతూ బాలికలు, మహిళలు గాని తమను తాము రక్షించుకోవాలంటే కచ్చితంగా తమ సెల్ ఫోన్ లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. దీనివల్ల





ప్రొటెక్షన్ ఏర్పడుతుందని తెలిపారు ముఖ్యంగా బాలికలు కష్టపడి బాగా చదివి ఉన్నతమైన స్థాయికి ఎదిగినప్పుడు తమ తల్లిదండ్రులతో పాటు సమాజంలో గాని దేశంలో గాని మంచిగా గుర్తింపు పొందడమే కాక ఒక ఆదర్శవంతంగా కూడా నిలబడతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆంజనేయులుఎమ్మార్వో ఎంపీడీవో, సిడిపిఓ సఫరిన్నిస్సా బేగం, డి సి పి యు శారద వైఎస్సి సిఏ మేరి స్వర్ణలత మరియు సూపర్వైజర్లు సురేఖ,గుణశేఖరమ్మ, భాగ్యలక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



**రబీఈ క్రాస్ బుకింగ్ ప్రక్రియను పరిశీలించిన కర్నూలు జిల్లా కలెక్టర్ సిరి**

**ఓర్వకల్లుప్రతినిధి, జనవరి 30, (రిపబ్లిక్ న్యూస్)**
శుభ సాయంత్రం శుక్రవారం ఈరోజు సాయంత్రం కర్నూలు కలెక్టర్ సిరి ఓర్వకల్లు మండలాన్ని సందర్శించి రబీ ఈ-క్రాప్ బుకింగ్ ప్రక్రియను పరిశీలించారు, VAA ఓర్వకల్లు ఈ-క్రాప్ బుకింగ్ ప్రక్రియను వివరించారు, MRO VRo మరియు రైతులు పాల్గొన్నారు

# కుష్టు వ్యాధి రహిత సమాజాన్ని నిర్మిద్దాం





**చిప్పగిరి, జనవరి, 30, (రిపబ్లిక్ న్యూస్)** కుష్టి వ్యాధి రహిత సమాజాన్ని నిర్మిద్దామని, కుష్టి వ్యాధిగ్రస్తులను అగరోపరచడం మంచి పద్ధతి కాదని గౌరవించడం నేర్చుకోవాలని సిహెచ్ఓ వెంకటేశ్వర్లు పంచాయతీ కార్యదర్శి బాలన్న సచివాలయ ఏఎన్ఎం గాయత్రి ప్రజలకు, మహిళలకు తెలిపారు. శుక్రవారం నేమకల్లు గ్రామంలోని సచివాలయ కార్యాలయంలో సచివాలయ ఏఎన్ఎం గాయత్రి ఆధ్వర్యంలో స్పర్శ లెప్రసీ అవేర్నెస్ క్యాంపెయిన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిహెచ్ఓ వెంకటేశ్వర్లు ఏఎన్ఎం గాయత్రి మాట్లాడుతూ సకాలంలో కుష్టు వ్యాధి గుర్తించి డాక్టర్లు సలహాలు తీసుకుంటే నయమవుతుందని, అపోహాలు విడనాడాలని, అవగాహన పెంచుకోవాలని, కుష్టు రహిత సమాజాన్ని నిర్మించాలని సూచించారు. వికసిద్భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈనెల 30 నుండి 13 ఫిబ్రవరి వరకు క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు కుష్టు వ్యాధిపై అవగాహన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివక్షతను అంతం చేయడం వారి గౌరవాన్ని కాపాడడం లక్ష్యంగా కృషి చేస్తామని అవగాహన కార్యక్రమం లో ప్రతిజ్ఞ నిర్వహించారు. ఎంపీటీసీ భీమ లింగ, ఎం ఎల్ హెచ్ పి రెడ్డి శేఖర్, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సునామా జకని మాత దేవి మహోత్సవంలో పాల్గొన్న మధ్యప్రదేశ్ ఉజ్జయిని ఎంపీ అనిల్ ఫిరోజ్



**గుత్తి జనవరి 30 (రిపబ్లిక్ న్యూస్ )**
గుత్తి పట్టణం గుత్తి ఆర్ఎస్ లో ఉన్న సునామ జకనీమాత దేవి మహోత్సవానికి ఆంధ్రప్రదేశ్ జకని మాత దేవాలయ కమిటీ వారు మధ్యప్రదేశ్ ఉజ్జయిని పార్లమెంట్ ఎంపీ అనిల్ ఫిరోజియా కి (బీజేపీ) ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు జకని మాత అమ్మవారిని దర్శించుకున్నారు వారు మాట్లాడుతూ భారతదేశంలోని సునామ జకని మాత దేవి ఆలయం ఎక్కడ లేదని గుత్తిలో ఉండటం చాలా సంతోషమని తెలియజేశారుఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ గుత్తి పట్టణ శాఖ ఆధ్వర్యంలో గుత్తి పట్టణ అధ్యక్షుడు బీసీ వెంకప్ప గుత్తి పట్టణ ప్రధాన కార్యదర్శి చామంతుల ప్రేమ్ కుమార్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రంగరాజు జిల్లా కార్యదర్శి బాల్క నారాయణరెడ్డి చేనేత సెల్ కుంటుమల్ల మనోహర్ పట్టణ మహిళా అధ్యక్షురాలు కందుల హేమలత మాజీ గుత్తి పట్టణ అధ్యక్షుడు మూలాంటి బాలకృష్ణ మైనార్టీ నాయకులు కరీం మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు పవన్ కుమార్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది...



## బోలికొండి రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు భక్తాదులు నిబంధనలు పాటించాలి

**గుత్తి జనవరి 30( రిపబ్లిక్ న్యూస్)**అనంతపురం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గుంతకల్ డిఎస్పి ఆధ్వర్యంలో గుత్తి మండలం తొండపాడు గ్రామంలో జరుగు బొలికొండ రంగనాథ స్వామి రథోత్సవ మహోత్సవం సంబంధించిన ఏర్పాట్లను సిఐ రామారావు ఎస్ఐ సురేష్ అమీర్ ఖాన్ పాటు పరిశీలించడం అయినది.పోలీసులు ద్వారా ప్రజలకు తెలియజేయడమేమనగా.రథోత్సవంకు టు వీలర్ లో వచ్చే ప్రతివారు హెల్మెట్ ధరించవలెను.గూడ్స్ వెహికల్ లో భక్తాదులు ప్రయాణించరాదు.ఎద్దుల బండిలో రాత్రిపూట తొండపాడుకు వచ్చేవారు రేడియం స్టిక్కర్లు అతికించుకోవలెను.. ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి. కార్లో వచ్చేవారు ప్రతి ఒక్కరు సీటు బెల్టు ధరించవలెను.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించవలెను.

# డోను సిఐ ఇంతియాజ్ ను సస్పెండ్ చేయాలి

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కల్లూరు మండలం కార్యదర్శి బిబి రాముడు డిమాండ్**

**కల్లూరు ప్రతినిధి, జనవరి 30, (రిపబ్లిక్ న్యూస్)**
సిపిఐ డోను మండల కార్యదర్శి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బి నారాయణ పై దాడి అమానుషం!

డోన్ సి ఐ ఇంతియాజ్ ను సస్పెండ్ చేయాలి అలాగే ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలి అని డిమాండ్ చేశారు, శు క్రవారం రోజునఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కల్లూరు మండల కార్యదర్శి బి బి రాముడు డిమాండ్ చేశారు,



ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, వి బి రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని, 2005 ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ గ్రామ, గ్రామాన ప్రచారం లో భాగంగా డోన్ మండలం తిమ్మాపురం గ్రామం లో ప్రచారం నిర్వహిస్తున్న సందర్భంగా, టీడీపి ముసుగులో ఉన్న కొంతమంది ఉపాధి హామీ లో చేసిన అవినీతి కి వ్యతిరేకంగా మాట్లాడినందుకు గ్రామంలో టీడిపి గుండాలు రౌడీ మూకలు దాడికి పాల్పడ్డారు పాల్పడడమే కాకుండా వారిని ఇష్టానుసారం బూతులు తిట్టి దాడి చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కల్లూరు మండలం సమితి తీవ్రంగా ఖండిస్తున్నది. పేదల సమస్యలపై పోరాటాలు చేస్తున్న నాయకులపై దాడులు సరికాదని, ప్రజాస్వామ్యం లో ఉన్నామని గుర్తుంచుకోవాలని అధికారంలో వున్నాము కదా అని విర్రవీగవద్దని, అధికారం శాశ్వతం కాదని గుర్తు పెట్టుకోవాలన్నారు.

సి ఐ ఇంతియాజ్ ను సస్పెండ్ చేయాలి,చట్టాన్ని కాపాడవలసిన సి ఐ ఇంతియాజ్ బాధ్యత లేకుండా టీడీపీ నాయకులకు వత్తాసు పలికే విదంగా ప్రవర్తించడం ఏమిటని, తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకొల్సిందిపోయి, బాధితులను స్టేషన్ కి తీసుకెళ్లి చితక బాదడమే కాకుండా, అటవికంగా ప్రవర్తించడం సరికాదన్నారు.టౌన్ పరిది కాకున్నా, దాడి చేయడం దుర్మార్గమన్నారు. కూటమి ప్రభుత్వానికి ఊడిగం చేయాలనుకుంటే, పవిత్రమైన ఖాకీ డ్రెస్ తీసి టిడిపి కండువా కప్పుకొనివారి సేవలో ఉంటే మాకేమి అభ్యంతరం లేదన్నారు. పోలీస్ అంటే కమ్యూనిస్టు పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం ఎంతో గౌరవిస్తాయని తెలిపారు. చట్టం అంటే గౌరవం లేని ఇలాంటి పోలీసుల వలన మంచి పోలీసులు కూడా చెడ్డ పేరు వస్తుంది అని అన్నారు, పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన పోలీస్ ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు

# గాంధీ మార్గమే యువతకు మార్గదర్శకం

**నేటి యువత గాంధీజీని ఆదర్శంగా తీసుకోవాలి - నగరపాలక డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 30)** అహింస అనే ఆయుధంతో ప్రపంచానికే మార్గదర్శనం చేసిన జాతిపిత మహాత్మా గాంధీజీని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నగరపాలక సంస్థ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింస, శాంతి, సత్యం అనే మార్గాలతోనే బ్రిటిష్ పాలకులను దేశం నుంచి తరిమికొట్టిన ఘనత మహాత్మా గాంధీకి దక్కుతుందన్నారు. సత్యం, నైతిక విలువలు, దేశభక్తి వంటి గాంధీజీ సిద్ధాంతాలు నేటి యువత జీవితానికి సరైన దిశానిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ గాంధీజీ అడుగుజాడల్లో నడిచినప్పుడే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, సూపరింటెండెంట్ రామక్రిష్ణతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి నివాళులర్పించిన కస్తూరి.





**ఓబులవారిపల్లి జనవరి 30 రిపబ్లిక్ న్యూస్.** మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు, మండల కేంద్రం చిట్వేలి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూఅహింసే ఆయుధంగా శాంతి మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందించిన మహనీయుడు మన జాతిపిత మహాత్మా గాంధీ అన్నారు, ఈ సందర్భంగా ఆయన జ్ఞాపకాలను కార్యకర్తలతో ఆయన గుర్తు చేసుకున్నారు ,ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు , చిట్వేలి మండల పార్టీ అధ్యక్షులు కాకర్ల నాగార్జున మరియు చిట్వేలి మండలంలోని ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొని జాతిపిత మహాత్మాగానికి నివాళులు అర్పించారు,

# ప్రజల మానసిక ఉల్లాసానికి ఉద్యానవనాల అభివృద్ధి

**వీనస్ కాలనీ పార్కు అభివృద్ధికి మంత్రి టీజీ భరత్ శంకుస్థాపన**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 30)** కర్నూలు నగర ప్రజలకు మానసిక ఉల్లాసం, ఆరోగ్యకర జీవనశైలిని అందించడమే లక్ష్యంగా ఉద్యానవనాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. శుక్రవారం కర్నూలు నగరంలోని వీనస్ కాలనీ పార్కులో రూ.45 లక్షల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.

ఈ అభివృద్ధి పనుల్లో కాంపౌండ్ వాల్ నిర్మాణం, థెరప్యూటిక్ గార్డెన్ (పంచతత్వ నడక మార్గం), నడకబాట, విస్తృత పచ్చదనం, 168 అడుగుల జాతీయ జెండా నిర్వహణ, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర పనులు ఉన్నాయి.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పెరుగుతున్న నగరీకరణ నేపథ్యంలో ప్రజలకు ప్రశాంతతను అందించడంలో పార్కులు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. వృద్ధులు, మహిళలు, పిల్లలు నిత్యం వినియోగించుకునేలా అన్ని మౌలిక వసతులతో ఉద్యానవనాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా నగరంలో పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

నగరంలో ప్రస్తుతం రూ.25.25 కోట్ల సాధారణ నిధులు, రూ.4.16 కోట్ల 15వ ఆర్థిక సంఘ నిధులు, రూ.40 లక్షల 'కూడా' నిధులతో అభివృద్ధి పనులు చురుగ్గా కొనసాగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా కర్నూలు నియోజకవర్గ పరిధిలో త్వరలో మరో 6 కొత్త పార్కుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.


ప్రజాధనంతో చేపట్టే అభివృద్ధి పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

అలాగే లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్), బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ (బిపిఎస్) పథకాల ద్వారా అక్రమ లేఅవుట్లు, అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలను క్రమబద్ధీకరించుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ పథకాల ద్వారా ఆస్తులకు చట్టబద్ధతతో పాటు నగరాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు నిధులు సమకూరుతాయని పేర్కొంటూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ క్రిష్ణలత, టిపిఈలు పవన్, రాజేష్, బి. ఉదయ్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం తిరుమల లడ్డుపై విష ప్రచారం చేస్తుంది

**టిడిపి అధికారంలో లేనప్పుడు అధికారంలో ఉన్నప్పుడు తిరుమల లడ్డుపై దుబ్బచారం చేస్తూనే ఉంది**







**కల్లూరు ప్రతినిధి, జనవరి30 ( రిపబ్లిక్ న్యూస్)**భక్తుల మనోభావాలకు భంగం కలిగించే విధంగా కూటమి ప్రభుత్వం తిరుమల లడ్డుపై విష ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ..కూటమి ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ కల్లూరు అర్బన్ కృష్ణానగర్ లో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి కాటసాని రామభూపాల్ రెడ్డి మాట్లాడుతూ.శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదం పై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ నేతలు దుష్ప్రచారం చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించారని వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి మండిపడ్డారు.శ్రీవారి లడ్డులో ఎలాంటి జంతువు కలవలేదని సిబిఐ ఎంక్వయిరీలో తెలపడంతో కర్నూల్ నగరంలోని కృష్ణ నగర్ లో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నందు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు టెంకాయలను కొట్టారు.సనాతన ధర్మం పేరుతో మెట్లు కడిగిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఏం చేస్తారో చెప్పాలని పవన్ కళ్యాణ్ తన ఆత్మను శుద్ధి చేసుకుని నోరును కడుక్కోవాలని కాటసాని రాంభూపాల్ రెడ్డి సూచించారు.కేవలం రాజకీయ లబ్ధి కోసం ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానం పై చంద్రబాబు పవన్ కళ్యాణ్ నీచ రాజకీయాలకు పాల్పడ్డారని ఆయన విమర్శించారు.ఇచ్చిన హామీలను నూతన ప్రభుత్వం అమలు చేయకుండా లడ్డు ప్రసాదంలో కలిసి జరిగిందంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేసి ప్రజలను మభ్య పెట్టారని ఆయన అన్నారు.నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలో గ్రావెల్ తో పాటు మద్యం అమ్మకాలలో తెలుగుదేశం పార్టీ నేతలు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని చివరికి అధికారుల బదిలీల్లో కూడా వసూలు పాల్పడుతున్నారని కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆరోపించారు.తనను కబ్జాదారుడు అంటూ ఆరోపించిన టిడిపి నేతలు రెండు సంవత్సరాలలో తనపై ఎంక్వయిరీ చేసి నిజ నిజాలు తేల్చాలని కోరారు.ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీ నేతలు తప్పయింది అంటూ శ్రీ వేంకటేశ్వర స్వామి వేడుకోవాలని కాటసాని రామభూపాల్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ సమన్వయకర్త దారా సుధీర్ ,కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త ఆదిమూలపు సతీష్ గారు కల్లూరు అర్బన్ పరిధిలోని వైఎస్ఆర్సిపి కార్పొరేటర్లు నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించాలి

**పన్నుల వసూలు సక్రమంగా చేపట్టాలి**

**కమిషనర్లు పనితీరు మెరుగు పరుచుకోవాలి**

**అభివృద్ధిపై మేధోమధనం జరగాలి**

**పట్టణాభివృద్ధి శాఖ ప్రాంతీయ సమీక్షా సమావేశం**

**మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఎస్.సురేష్ కుమార్**






**అనంతపురం జే ఎన్ టి యు, జనవరి 30,(రిపబ్లిక్ న్యూస్):** మున్సిపాలిటీలో అభివృద్ధి జరిగి ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించాలని పేర్కొన్నారు. నగరంలోని జెఎన్టీయు రోడ్డులో ఉన్న ఆర్యభట్ట ఆడిటోరియం (డా.ఏపిజె.అబ్దుల్ కలాం న్యూ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్)లో శుక్రవారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖ ప్రాంతీయ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వర్చువల్ విధానంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర మున్సిపల్ పరిపాలన , పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ , అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఎస్.సురేష్ కుమార్ హాజరుకాగా, సమావేశంలో కమిషనర్ , డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సి,డిఎంఏ) సంపత్ కుమార్, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ చీఫ్ (ఈ.ఎన్.సి) ప్రభాకర్ రావు, ఎంఎస్పిటిబి జెడి అనురాధ, ఆర్డీఎంఏ రవీంద్రబాబు, అన్నాక్యాంటీన్ సిఈఓ వంశీధర్, ఏపి టిడ్కో ఎండి సునీల్ కుమార్ రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, తదితరులు పాల్గొన్నారు.

**రాజకీయంగా ఇబ్బంది అయినా అభివృద్ధికి ముఖ్యం**

ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. ప్రతి మున్సిపాలిటీలలో ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించాలన్నారు. ప్రతి పౌరుడు ఆశించే ప్రాథమిక వసతులు, కనీస సౌకర్యాలు, తాగటానికి తాగునీరు, ఘన వ్యర్థాల నిర్వహణ (సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్), మురుగు నీటి పారుదల వ్యవస్థ, వర్షపు నీటి కాలువలు, మెరుగైన రోడ్లు, వీధి దీపాలు ఏర్పాటు, మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాలన్నారు. మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ప్రజల నుంచి పన్నులు సక్రమంగా వసూలు చేయడం అవసరమని, అది రాజకీయంగా కొంత ఇబ్బంది అయినా అభివృద్ధికి ముఖ్యమని పేర్కొన్నారు. కమిషనర్లు బాధ్యత తీసుకోవాలని, పన్నులు వసూలు చేయాలన్నారు. అమృత్ వంటి పథకాల ద్వారా రాబోయే రెండేళ్లలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారని, దాంతో 99 శాతం తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. డ్రైన్స్ అన్ని పూర్తి చేయాలంటే రూ. 29 వేల కోట్ల రూపాయలు కావాలని, ఫేజ్ 1, 2, 3 దశల్లో పనులు పెట్టారని, అవసరమైన ప్రాంతాల్లో 100 శాతం రెండేళ్లలో డ్రైన్స్ ఏర్పాటు చేస్తామన్నారు. రోడ్లు, వీధి లైట్లు ఏర్పాటుకు జనరల్ ఫండ్ లో ప్రణాళిక రూపొందించాలన్నారు. జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కచ్చా డ్రైనేజీలను శాశ్వత డ్రైనేజీలుగా మార్చేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పరిశుభ్రత విషయమై గతంలో గుర్తించిన 20,000 బ్లాక్ స్పాట్స్ (చెత్త పేరుకుపోయిన ప్రాంతాలు) ను గ్రీన్ స్పాట్స్ గా మార్చడంపై దృష్టి పెట్టామన్నారు. రోడ్ల శుభ్రత కోసం ఆధునిక మెకనైజ్డ్ స్వీపింగ్ మెషీన్లను వాడాలని సూచించారు. మున్సిపల్ అధికారులు తమ పరిధిలోని ప్రాంతాల్లో చెత్త నిర్వహణ మరియు డ్రైనేజీ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించాలన్నారు. ఎల్.ఆర్.ఎస్, బి.ఆర్.ఎస్ చాలా ముఖ్యం.. వీటిపై మున్సిపాలిటీలు దృష్టి సారించాలని, కమిషనర్లు వారి పరిధిలో వచ్చే గ్రీవెన్స్ ను పరిష్కరించాలన్నారు. అనంతరం సిడిఎంఏ వెబ్సైట్ ను మంత్రి వర్చువల్ గా ప్రారంభించారు.

**లక్ష్యాలను చేరుకోవడానికి మరింత మెరుగ్గా పనిచేయాలి**

వర్చువల్ విధానం ద్వారా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ , అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఎస్.సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కమిషనర్లు వారి పనితీరు మెరుగు పరుచుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన , పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఇచ్చిన లక్ష్యాలను చేరుకోవడానికి మరింత మెరుగ్గా పనిచేయాలన్నారు. మనం అందరూ టీం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ లాగా బాగా పని చేయాలని, నిధుల ఖర్చులో జవాబుదారీతనం ఉండాలన్నారు. ఆయా మున్సిపాలిటీలకు కార్యాచరణ ప్రణాళిక ఉండాలన్నారు. మీ అందరికీ అవసరమైన మార్గదర్శకత్వం ఇస్తామని, క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సింది మీరేనని, ప్రతి ఒక్కరూ ప్రణాళికా బద్ధంగా పని చేయాలని సూచించారు. ప్రజా సానుకూల అవగాహనలో సమస్యలను అధిగమించి మరింత పురోగతి తీసుకురావాలన్నారు. టిడ్కో హౌసింగ్ పరిధిలో 1.80 లక్షల ఇల్లు జూన్ నాటికి పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రంలో గ్రీనరీ పెంచాలని, అర్బన్ ప్రాంతాల్లో పార్కులు పెంచాలని, అవెన్యూ ప్లాంటేషన్ చేయాలని, పచ్చదనం మరింత ఎక్కువగా పెంచాలన్నారు.

**ప్లాస్టిక్ ను తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలి**

కమిషనర్ , డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సంపత్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా అన్ని రీజియన్లలో ప్రాంతీయ సమావేశాలు నిర్వహిస్తున్నామని, మొదటిగా అనంతపురం రీజియన్‌లో ప్రాంతీయ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణ (సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్), ద్రవ వ్యర్థాల నిర్వహణ (లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్), టిడ్కో హౌసింగ్, టౌన్ ప్లానింగ్, ఆస్తి పన్ను సంబంధిత అంశాలు, స్వచ్ఛ సర్వేక్షన్, స్వచ్ఛ భారత్ మిషన్, అమృత్ పథకం, అన్న క్యాంటీన్లు, తదితర అంశాలపై పూర్తి స్థాయిలో చర్చ నిర్వహించామన్నారు. మున్సిపాలిటీలలో అభివృద్ధిపై మేధోమధనం జరగాలన్నారు. కమిషనర్లు వారి లోపాలను గుర్తించాలని, వాటిని సరి చేసుకుని, అభివృద్ధి, ఇతర కార్యక్రమాలు వేగంగా చేపట్టి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ యాక్టివిటీలో అన్నింటిలో వెనుకబడి ఉన్నామని, పనితీరు బాగుండాలంటే రాయలసీమకు సంబంధించిన మొత్తం జోన్ 42 యు.ఎల్.బిలలో 25 బాగా పనిచేయలేదని, పనితీరు మెరుగు పరచుకోవాలన్నారు. ఐవిఆర్ఎస్ ఫీడ్బ్యాక్ లో మీ పనితీరును మళ్లీ పరిశీలన చేసుకోవాలన్నారు. ప్లాస్టిక్ విషయంలో సీఎం చాలా సీరియస్ గా ఉన్నారని, ప్లాస్టిక్ ను తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, దీనిపై అవగాహన కల్పించాలన్నారు. అభివృద్ధి పనులు, కార్యక్రమాల్లో పురోగతి చూపించకపోవడం తగదని, లోపాలను సరిదిద్దుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్ లు ఏఏ విభాగంలో వెనకబడి ఉన్నామో చూసుకుని వాటిని మెరుగు పరచాలన్నారు. పోటీతత్వాన్ని పెంచుకుని మున్సిపాలిటీలను అభివృద్ధి చేయాలని, సమస్యలను అధిగమించాలన్నారు. డోర్ టు డోర్ చెత్త సేకరణకు సంబంధించి చివరి 10 మున్సిపాలిటీలు పురోగతి మరింత మెరుగు పడాలన్నారు. ఆయా మున్సిపాలిటీలకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు పూర్తి స్థాయిలో నెరవేరేలా పని చేయాలన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ చీఫ్ (ఈ.ఎన్.సి) ప్రభాకర్ రావు, ఎంఎస్పిటిబి జెడి అనురాధ, ఆర్డీఎంఏ రవీంద్రబాబు, అన్నాక్యాంటీన్ సిఈఓ వంశీధర్, ఏపి టిడ్కో ఎండి సునీల్ కుమార్ రెడ్డి, తదితరులు వారి శాఖ పరిధిలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల గురించి వివరించారు.ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, రాయలసీమ రీజియన్ మున్సిపల్ కమిషనర్లు, ఆయా విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

# సేవా భావమే తన లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ 15వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి చిట్టిబాబు




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిది ( జనవరి 30) రిపబ్లిక్ న్యూస్**
ఆందోల్ జోగిపేట ప్రాంతంలో పార్టీనిక్రమశిక్షణ కార్యకర్తల మధ్యల విభేదాలు లేకుండా అందర్నీ కలుపుకుపోయే గుణం కలిగిన వ్యక్తి చిట్టిబాబు ఆయన సొంత డబ్బులతో 17వ వార్డులో అనేక స్వచ్ఛంద కార్యక్రమాలను మొదలుపెడితే డ్రైనేజీ మంచినీటి సమస్య అన్ని తీర్చడంలో ముందుగా నిలబడ్డాడు కానీ ఇప్పుడు జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్ కొంచెం తార్ మార్ కావడంతో ఆయన 15వ వార్డులో పోటీ చేయాల్సిన పరిస్థితి వచ్చింది ఈరోజు 15వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను గతంలో వేరే వార్డులో పని చేశా ఆ వార్డు కంటే రెండింతలుగా ఈ వార్డులో పని చేసి చూపిస్తా అని హామీ ఇవ్వడం జరిగింది ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎప్పుడు ఆపద వచ్చినా నేను మీ ముందుండి సాయం చేయడానికి ఉంటారనని ఏ ఏ కష్టం వచ్చినా లీడర్ అవసరం లేదు నాకు చెప్తే చాలు మీ ముందుండి సమస్యను పరిష్కరిస్తారని చిట్టి బాబు అన్నారు ఎలక్షన్లు వస్తుంటాయి పోతుంటాయి ఎలక్షన్లు వచ్చినంత మాత్రాన ఓటర్ మహాశయులు మనిషి ఎవరు ఏం చేస్తారని గుర్తించి మీ అమూల్యమైన ఓటును వేయగలరని నాపై దయవుంచి నన్ను గెలిపించాలని మీ ఆశీర్వాదాలు నాపై ఉండాలని కోరుకుంటున్న మీ చిట్టిబాబు

# 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా కోరబోయిన సరస్వతి గెలిపించి ఆశీర్వదించండి

**ఆందోల్ ప్రతినిధి( జనవరి 30) రిపబ్లిక్ న్యూస్**
ఆందోల్ జోగిపేట ప్రాంతంలో పార్టీనిక్రమశిక్షణ కార్యకర్తల మధ్యల విభేదాలు లేకుండా అందర్నీ కలుపుకుపోయే గుణం కలిగిన వ్యక్తరాలు కురబోయిన సరస్వతి అనేక స్వచ్ఛంద కార్యక్రమాలను మొదలుపెడితే డ్రైనేజీ మంచినీటి సమస్య అన్ని తీర్చడంలో ముందుగా నిలబడ్డాతాను కానీ ఇప్పుడు జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో వార్డులో పోటీ చేస్తున్నానుఈరోజు 12వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను గతంలో ఈ ఈ వార్డులో సత్సంబంధాలు పనిచేసిన గుణం ఎంతగానో ఉన్నది



వార్డునుఅభివృద్ధి పరచడం కోసం పని చేసి చూపిస్తా అని హామీ ఇవ్వడం జరిగింది ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎప్పుడు ఆపద వచ్చినా నేను మీ ముందుండి సాయం చేయడానికి ఉంటారనని ఏ ఏ కష్టం వచ్చినా లీడర్ అవసరం లేదు నాకు చెప్తే చాలు మీ ముందుండి సమస్యను పరిష్కరిస్తానని పట్లూరి శివశంకర్ అన్నారు ఎలక్షన్లు వస్తుంటాయి పోతుంటాయి ఎలక్షన్లు వచ్చినంత మాత్రాన ఓటర్ మహాశయులు మనిషి ఎవరు ఏం చేస్తారని గుర్తించి మీ అమూల్యమైన ఓటును వేయగలరని నాపై దయవుంచి నన్ను గెలిపించాలని మీ ఆశీర్వాదాలు నాపై ఉండాలని కోరుకుంటున్న కుర బోయిన సరస్వతి అన్నారు

# 15వ వార్డ్ బి ఆర్ ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ఇమ్రాన్ ఖాన్



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి( జనవరి 30) రిపబ్లిక్ న్యూస్**
ఆందోల్ జోగిపేట ప్రాంతంలో పార్టీనిక్రమశిక్షణ కార్యకర్తల మధ్యల విభేదాలు లేకుండా అందర్నీ కలుపుకుపోయే గుణం కలిగిన వ్యక్తి ఇమ్రాన్ ఖాన్ అనేక స్వచ్ఛంద కార్యక్రమాలను మొదలుపెడితే డ్రైనేజీ మంచినీటి సమస్య అన్ని తీర్చడంలో ముందుగా నిలబడ్డాతాను కానీ ఇప్పుడు జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో 15వ వార్డులో పోటీ చేస్తున్నానుఈరోజు 15వ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ గా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను గతంలో ఈ ఈ వార్డులో సత్సంబంధాలు పనిచేసిన గుణం ఎంతగానో ఉన్నది వార్డునుఅభివృద్ధి పరచడం కోసం పని చేసి చూపిస్తా అని హామీ ఇవ్వడం జరిగింది ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎప్పుడు ఆపద వచ్చినా నేను మీ ముందుండి సాయం చేయడానికి ఉంటారనని ఏ ఏ కష్టం వచ్చినా లీడర్ అవసరం లేదు నాకు చెప్తే చాలు మీ ముందుండి సమస్యను పరిష్కరిస్తానని ఇమ్రాన్ ఖాన్ అన్నారు ఎలక్షన్లు వస్తుంటాయి పోతుంటాయి ఎలక్షన్లు వచ్చినంత మాత్రాన ఓటర్ మహాశయులు మనిషి ఎవరు ఏం చేస్తారని గుర్తించి మీ అమూల్యమైన ఓటును వేయగలరని నాపై దయవుంచి నన్ను గెలిపించాలని మీ ఆశీర్వాదాలు నాపై ఉండాలని కోరుకుంటున్న మీ ఇమ్రాన్ ఖాన్

# 13 వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న పట్లూరి శివ శేఖర్



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి( జనవరి 30) రిపబ్లిక్ న్యూస్**
ఆందోల్ జోగిపేట ప్రాంతంలో పార్టీనిక్రమశిక్షణ కార్యకర్తల మధ్యల విభేదాలు లేకుండా అందర్నీ కలుపుకుపోయే గుణం కలిగిన వ్యక్తి ఇమ్రాన్ ఖాన్ అనేక స్వచ్ఛంద కార్యక్రమాలను మొదలుపెడితే డ్రైనేజీ మంచినీటి సమస్య అన్ని తీర్చడంలో ముందుగా నిలబడ్డాతాను కానీ ఇప్పుడు జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో 15వ వార్డులో పోటీ చేస్తున్నానుఈరోజు 15వ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ గా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను గతంలో ఈ ఈ వార్డులో సత్సంబంధాలు పనిచేసిన గుణం ఎంతగానో ఉన్నది వార్డునుఅభివృద్ధి పరచడం కోసం పని చేసి చూపిస్తా అని హామీ ఇవ్వడం జరిగింది ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎప్పుడు ఆపద వచ్చినా నేను మీ ముందుండి సాయం చేయడానికి ఉంటారనని ఏ ఏ కష్టం వచ్చినా లీడర్ అవసరం లేదు నాకు చెప్తే చాలు మీ ముందుండి సమస్యను పరిష్కరిస్తానని పట్లూరి శివశంకర్ అన్నారు ఎలక్షన్లు వస్తుంటాయి పోతుంటాయి ఎలక్షన్లు వచ్చినంత మాత్రాన ఓటర్ మహాశయులు మనిషి ఎవరు ఏం చేస్తారని గుర్తించి మీ అమూల్యమైన ఓటును వేయగలరని నాపై దయవుంచి నన్ను గెలిపించాలని మీ ఆశీర్వాదాలు నాపై ఉండాలని కోరుకుంటున్న మీ పట్లూరి శివశంకర్ అన్నారు

# మహిళలు అప్రమత్తంగా ఉండాలి

## ఏదైనా అనుమానం అనిపిస్తే వెంటనే పోలీసువారికి ఫోన్ చేయాలి

**ఓర్వకలు ప్రతినిధి, జనవరి 30, (రిపబ్లిక్ న్యూస్)**
శుక్రవారం రోజు ఓర్వకల్ మండలం నందు మండల కేంద్రంలో మహిళా సమాఖ్య సలహాదారురాలు విజయబారతి ఆధ్వర్యంలో మహిళలు పై జరిగే దాడులు, హింస,యాక్సిడెంట్స్, అకృత్యాలు, మహిళల కిడ్నాప్ వంటి వాటిని గురించి వాటి చట్టాల గురించి జిల్లా డి ఎస్ పి రాజేంద్ర బాబు , సి ఐ,చంద్రబాబు నాయుడు, ఎస్సైసునీల్ కుమార్ మండలం లోని వివిధ గ్రామాల నుండి వచ్చిన మహిళలకు అవగాహనా కల్పించడం జరిగింది ,ఈ కార్యక్రమం లో ఎపియమ్ లు, సీసీ లు, వీఓఏలు పాల్గొన్నారు



# ఆటో బోల్తా 13 మంది గాయాలు



**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 30 రిపబ్లిక్ న్యూస్**
శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మను దర్శించుకుని తిరుగు ప్రయాణంలో కొండ కింద కాంప్లెక్స్ వద్ద ఆటో బోల్తా పడి 13 మంది భక్తులు గాయాల పాలయ్యారు బాపట్ల వద్ద గల రేపల్లెకు చెందిన కొందరు వలస కూలీలు సోమల మండలం కందూరు వద్ద కూలి పనులకు వచ్చారు. ఈ క్రమంలో శుక్రవారం అమ్మవారి రాహుకాల అభిషేకంలో పాల్గొనాలని భక్తులు ఆటో తీసుకొని వచ్చారు. అమ్మవారిని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో గంగాపురం వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 13 మంది భక్తులకు గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. వారందరినీ 108 సేవల ద్వారా మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# 12వ పిఆర్సి కమిషన్ ను ప్రభుత్వం వెంటనే నియమించాలి



**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 30 రిపబ్లిక్ న్యూస్**
ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే 12వ పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేసి 30% ఐ ఆర్ మంజూరు చేయాలని ఎస్ టి యు జిల్లా నాయకులు లింగమూర్తి, చౌడేపల్లి మండల అధ్యక్షులు శ్రీమతి వసంతమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఎస్ టి యు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పిలుపుమేరకు శుక్రవారం చౌడేపల్లి తహసిల్దార్ పార్వతమ్మ ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలపై మెమరాండం అందజేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై ఎస్టియు నిరంతర పోరాటం చేస్తుందని తెలిపారు.
ఫిబ్రవరి నెల 10వ తేదీన అన్ని జిల్లా కలెక్టరేట్ల ఎదుట పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అలాగే ఫిబ్రవరి 25వ తేదీన చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.
2023 జూలై నెల నుంచి 12వ పిఆర్సిని అమలు చేయాల్సి ఉన్నప్పటికీ ఇంతవరకు కనీసం కమిటీని నియమించకపోవడం శోచనీయమన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్ పడ్డ వేల కోట్ల రూపాయలు వెంటనే మంజూరు చేయాలని కోరారు. సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు మండల గౌరవాధ్యక్షులు ఏవి సుబ్రహ్మణ్యం, అదనపు ప్రధాన కార్యదర్శి తులసి నాగరాజ, రాష్ట్ర కౌన్సిలర్ రామకృష్ణ, మహిళా అధ్యక్షులు సుమిత్ర, మహిళా కన్వీనర్ నాగరత్నమ్మ, ఉపాధ్యక్షులు వెంకటస్వామి, మోహన్, జిల్లా కౌన్సిలర్స్ ఆంజనేయులు, అర్జున్ నాయక్, నాగరాజ, నారాయణ, మురళీమోహన్, శివ శంకర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఆనంద్, శివకుమార్, వరలక్ష్మి కుసుమ కుమారి, రాజేష్, రమేష్, చెన్నకేశవులు, మనోహర్, రాణి తదితరులు పాల్గొన్నారు

# అమ్మవారి సేవలో డి.ఐ.జి ప్రవీణ్ కుమార్



**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 30 రిపబ్లిక్ న్యూస్** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మను కర్నూలు రేంజ్ డీఐజీ ప్రవీణ్ కుమార్ దర్శించుకున్నారు .ఉప కమిషనర్ ఈవో ఏకాంబరం, తెలుగుదేశం పార్టీ నాయకులు మధుసూదనాయుడు, గువ్వల రమేష్ రెడ్డిలు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి మండపంలో వేద ఆశీర్వాదం అనంతరం పవిత్ర తీర్థ ప్రసాదాలు మెమెంటో తో సత్కరించారు.అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చౌడేపల్లి, పుంగనూరు, సదుం, సోమల అన్నమయ్య జిల్లాలోకి విలీనం అయినందున పర్యటిస్తున్నట్లు ఆయన తెలిపారు శక్తి క్షేత్రం బోయకొండలో గట్టి బందోబస్తు ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, డి.ఎస్.పి మహేంద్ర, పుంగనూరు , పుంగనూరురూరల్ సిఐలు, సుబ్బరాయుడు, సాయి ప్రసాద్,ఎస్ఐ నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఏఎంసీ చైర్మన్ శ్రీనివాసులు నాయుడు, ఆవుల రామచంద్రయ్య, పూల చంద్రమౌళి, అర్జున్ రాయల్, ప్రభాకర్, బోయకొండ సుబ్బు,సోము, రెడ్డి, సోమల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రెండోవాడు కౌన్సిలర్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న జిన్నా విజయ్ కుమార్

## - ఆశీర్వదించండి ఆదరించండి

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి( జనవరి 30) రిపబ్లిక్ న్యూస్**
ఆందోల్ జోగిపేట ప్రాంతంలో పార్టీనిక్రమశిక్షణ కార్యకర్తల మధ్యల విభేదాలు లేకుండా అందర్నీ కలుపుకుపోయే గుణం కలిగిన వ్యక్తి జిన్నా విజయ్ కుమార్ అనేక స్వచ్ఛంద కార్యక్రమాలను మొదలుపెడితే డ్రైనేజీ మంచినీటి సమస్య అన్ని తీర్చడంలో ముందుగా నిలబడ్డాతాను కానీ ఇప్పుడు జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో వార్డులో పోటీ చేస్తున్నానుఈరోజు 2వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను గతంలో ఈ వార్డులో సత్సంబంధాలు పనిచేసిన గుణం ఎంతగానో ఉన్నది వార్డునుఅభివృద్ధి పరచడం కోసం పని చేసి చూపిస్తా అని హామీ ఇవ్వడం జరిగింది ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎప్పుడు ఆపద వచ్చినా నేను మీ ముందుండి సాయం చేయడానికి ఉంటారనిఏ కష్టం వచ్చినా లీడర్ అవసరం లేదు నాకు చెప్తే చాలు మీ ముందుండి సమస్యను పరిష్కరిస్తానని జిన్నా విజయకుమార్ అన్నారు ఎలక్షన్లు వస్తుంటాయి పోతుంటాయి ఎలక్షన్లు వచ్చినంత మాత్రాన ఓటర్ మహాశయులు మనిషి ఎవరు ఏం చేస్తారని గుర్తించి మీ అమూల్యమైన ఓటును వేయగలరని నాపై దయవుంచి నన్ను గెలిపించాలని మీ ఆశీర్వాదాలు నాపై ఉండాలని కోరుకుంటున్న కుర బోయిన సరస్వతి అన్నారు



# పోలీసు సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత

## పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా "పోలీస్ సంక్షేమ దివస్" (గ్రీవెన్స్ డే)"



**నంద్యాల క్రైం, జనవరి 30, (రిపబ్లిక్ న్యూస్):** పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు "పోలీస్ సంక్షేమ దివస్" (గ్రీవెన్స్ డే)" ను శుక్రవారం నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ నిర్వహించారు. నంద్యాల జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు, విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న సుమారు 10 మంది పోలీస్ సిబ్బంది, హోంగార్డ్స్ వారి యొక్క సమస్యల గురించి ఎస్పీకి తెలియచేశారు. సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలుసుకున్న జిల్లా ఎస్పీ వాటిపై సత్వరమే తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలని సంబంధిత పోలీస్ ప్రధాన కార్యాలయం అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిమగ్నమైన సిబ్బంది యొక్క సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ, పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమం ద్వారా సిబ్బంది సమస్యలపై సత్వర చర్యలు తీసుకోని పరిష్కరిస్తున్నామన్నారు. విధులలో సిబ్బంది ఇబ్బంది పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలియ చేసారు.

# బాలికలు వ్యక్తిగత భద్రతపై జాగ్రత్తలు తీసుకోవాలి - ఎస్ఐ జగన్మోహన్



**బండి ఆత్మకూరు, జనవరి 30, (రిపబ్లిక్ న్యూస్):-** ప్రస్తుత సమాజంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను దృష్టిలో ఉంచుకొని బాలికలు మీ వ్యక్తిగత భద్రతపై తప్పనిసరిగా జాగ్రత్తగా ఉండాలని ఎస్సై జగన్మోహన్ సూచించారు. శుక్రవారం ఆయన మహిళా పోలీసు సిబ్బందితో కలిసి మండలంలోని పార్నపల్లె సమీపంలో ఉన్న ప్రభాత్ స్కూల్ హాస్టల్ ను తనిఖీ చేశారు. అక్కడ బాలికలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ఆయన బాలికలకు పలు కీలక సూచనలు చేశారు. తల్లిదండ్రులకు దూరంగా ఉండి హాస్టల్లో చదువుకునే విద్యార్థినీలు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక నిఘాతో జాగ్రత్తగా ఉండాలనీ అలాంటి వారికి దూరంగా తెలిపారు. అలాగే చెడు వ్యసనాలకు బానిస కారాదన్నారు.చెడు వ్యసనాలు, చెడు తిరుగుళ్ళు జీవితాన్ని అంధకారంలోకి నెడుతాయని ఎస్సై సూచించారు. తెలియని వ్యక్తులను పరిచయం చేసుకోవడం, హాస్టల్ గదుల్లోకి అనుమతించడం వంటి పనులు చేయరాదన్నారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎస్సై బాలికలకు సూచించారు. మితిమీరిన మొబైల్ వినియోగం చెడు వ్యసనాలకు దారితీస్తుందన్నారు. అందులో అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్, మెసేజీలు, లింకులు ఓపెన్ చేయరాదని విద్యార్థినిలకు వివరించారు. ఏవైనా సమస్యలు ఉంటే హాస్టల్లోని వార్డెన్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీదేవి ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పోలీసు డైరీ2026ను ఆవిష్కరించిన కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్

### పోలీసు విధుల్లో కీలక సమాచారానికి ఉపయోగకరమైన డైరీ ఎస్పీ ప్రశంస



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 30)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం రూపొందించిన పోలీసు డైరీ 2026 ను కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అధికారులు, సిబ్బంది నిత్య విధుల్లో అవసరమయ్యే అన్ని రకాల కీలక సమాచారాన్ని ఒకే చోట పొందుపరచడం అభినందనీయమన్నారు. విధుల్లో ఉన్న పోలీసులకు ఈ డైరీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, వారి పనితీరును మరింత సమర్థవంతంగా మార్చడంలో సహాయపడుతుందని ప్రశంసించారు.ఈ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, పోలీసు అధికారుల సంఘం సెక్రటరీ స్పెషల్ బ్రాంచ్ సీఐ మధుసుధన్ రావు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, కోశాధికారి చంద్రశేఖర్, కార్యనిర్వాహక సభ్యులు ఖాజా బందా, వెంకటేశ్వరరావు, మల్లికార్జున, రాష్ట్ర కో-ఆప్షన్ సభ్యుడు కిశోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అవుకు మోడల్ స్కూల్లో అవగాహన కార్యక్రమం




**అవుకు జనవరి 30 రిపబ్లిక్ (న్యూస్)**
అవుకు పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్ మరియు కాలేజీల్లో సోమవారం అవుకు ఎస్ఐ విద్యార్థులు, విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాలను సేవించడం చట్టపరంగా నేరమని తెలిపారు. అలాగే



యు టీజింగ్ వంటి అసాంఘిక చర్యలకు పాల్పడకూడదని సూచించారు.
సమాజంలో మహిళలపై జరుగుతున్న నేరాలపై వివరించి, మహిళల భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలని, ఇంట్లోని మహిళలకు కూడా ఈ విషయాలను తెలియజేయాలని కోరారు. సైబర్ క్రైమ్ నేరాలు, వాటి నుంచి రక్షణ పొందే విధానాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.
ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, విద్యార్థినులకు తగిన బహుమతులు అందజేస్తానని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధునిక సర్వేయింగ్ సాంకేతికతపై శిక్షణ.

## డిఫరెన్సియల్,గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ పై శిక్షణ తరగతులు

**పాణ్యం. ప్రతినిధి,జనవరి 30.(ప్రజా రిపబ్లిక్ న్యూస్),**
మండలంలోని ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఆధునిక సర్వేయింగ్ సాంకేతికతపై శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది.సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో బి.టెక్ సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం ఒక వారం రోజుల పాటు డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్ పై శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా ఆధునిక సర్వేయింగ్ సాంకేతికతలపై ప్రాయోగిక అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు.
ఈ శిక్షణ కార్యక్రమానికి హైదరాబాద్‌కు చెందిన విశ్వేశ్వర కన్స్ట్రక్షన్స్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రాము వనరుల వ్యక్తిగా పాల్గొన్నారు. ఆయన డి జి పి ఎస్ యొక్క ప్రాముఖ్యత, సర్వేయింగ్, మ్యాపింగ్, అలైన్‌మెంట్ పనులు, మౌలిక వసతుల అభివృద్ధి వంటి సివిల్ ఇంజనీరింగ్ రంగాల్లో దీని వినియోగంపై విపులంగా




వివరించారు.ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి ప్రిన్సిపాల్ జయ చంద్ర ప్రసాద్, డైరెక్టర్ అశోక్ కుమార్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. జి. శ్రీనివాసులు, కార్యక్రమ సమన్వయకర్త రాఘవేంద్ర, అలాగే విభాగ అధ్యాపకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రసంగించిన ప్రముఖులు ఆధునిక సివిల్ ఇంజనీరింగ్‌లో డిజి పీస్, ప్రాధాన్యతను, అలాగే విద్యార్థులలో



పారిశ్రామిక నైపుణ్యాలు మరియు వ్యాపార నైపుణ్యాల అభివృద్ధి అవసరాన్ని వివరించారు. ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో ఎంతో ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమం విద్యార్థుల నుండి మంచి స్పందన పొందింది.

# పోలీసు డైరీ2026ను ఆవిష్కరించిన కమాండెంట్ దీపిక పాటిల్

### పోలీసు సంక్షేమానికి అధికారుల సంఘం కృషి అభినందనీయం- స్టేట్ కో ఆప్షన్ మెంబర్ మల్లికార్జునుడు

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 39)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం రూపొందించిన పోలీసు డైరీ2026ను కర్నూలు ఏపీఎస్పీ రెండవ పటాలము కమాండెంట్ దీపిక పాటిల్ ఐపియస్ శుక్రవారం రెండవ పటాలము ఏపీఎస్పీ పోలీసు కార్యాలయంలో అధికారికంగా ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా కమాండెంట్ దీపిక పాటిల్ మాట్లాడుతూ పోలీసు అధికారులకు, సిబ్బందికి నిత్యం అవసరమయ్యే కీలక సమాచారాన్ని ఒకే డైరీలో సమగ్రంగా పొందుపరచడం అభినందనీయమని అన్నారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసులకు ఈ డైరీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రశంసించారు.
అనంతరం జిల్లా పోలీసు అధికారుల సంఘం స్టేట్ కో ఆప్షన్ మెంబర్ ఆర్. మల్లికార్జునుడు మాట్లాడుతూ పోలీసుల సంక్షేమం, విధి నిర్వహణలో ఎదురయ్యే



అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఏటా ఈ డైరీని రూపొందిస్తున్నట్లు తెలిపారు. అత్యవసర సమయాల్లో సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు, ఇతర ముఖ్యమైన సమాచారాన్ని ఇందులో పొందుపరచడం వల్ల సిబ్బందికి పని మరింత సులువవుతుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్



నాగేంద్రబాబు, అసిస్టెంట్ కమాండెంట్లు ఎం.భాష, వెంకటరమణ, ఆర్ఐలు నగేష్, రామాంజనేయులు, శిక్షావల్లి, కరుణాకర్, ఆర్ఎస్ఐ ఓబులేసు, సంఘ అధ్యక్షులు పెద్దన్న, కోశాధికారి హరిశ్చంద్రుడు, కార్యనిర్వాహక సభ్యులు సాదిక్, రవి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్శిటీ నిర్మాణానికి మళ్లీ ఊపు

### రూ.కోటి విరాళం ప్రకటించి భూమి పూజ చేసిన మంత్రి టీజీ భరత్ -కర్నూలుకు భారీ పెట్టుబడులు తీసుకొస్తున్నాం







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 30)**
కర్నూలు విమానాశ్రయం సమీపంలోని ఓర్వకల్లు వద్ద డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్శిటీ భవన నిర్మాణ పనులను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ పునఃప్రారంభించారు. శుక్రవారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డితో కలిసి భూమి పూజ నిర్వహించారు.
ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ఉర్దూ యూనివర్శిటీ నిర్మాణానికి తన వంతుగా రూ.1 కోటి విరాళం అందిస్తున్నట్లు ప్రకటించారు. తమ ప్రభుత్వం కొనసాగి ఉంటే ఈ విశ్వవిద్యాలయ నిర్మాణం ఎప్పుడో పూర్తయ్యేదని ఆయన తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఉపయోగపడే ఉర్దూ యూనివర్శిటీ, బీసీ భవన్, కాపు భవన్ వంటి కీలక ప్రాజెక్టులు నిలిచిపోయాయని విమర్శించారు.
మైనార్టీ ముస్లిం వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, విద్య ద్వారా విద్యార్థుల జీవితాల్లో మార్పు తీసుకురావచ్చని మంత్రి పేర్కొన్నారు. ఇటీవల దావోస్ పర్యటనలో మంత్రి నారా లోకేష్‌తో కలిసి విద్యా వ్యవస్థలో తీసుకురావాల్సిన మార్పులపై చర్చించామని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర భవిష్యత్తును మార్చే దిశగా ముందుకెళు_న్నారని కొనియాడారు.
కర్నూలు జిల్లాకు ఎన్నడూ లేని విధంగా పెట్టుబడులు తీసుకొస్తున్నామని, ఇప్పటికే రూ.10 వేల కోట్ల పెట్టుబడుల పనులు ప్రారంభమయ్యాయని, రానున్న రోజుల్లో రూ.50 వేల కోట్ల పెట్టుబడులు జిల్లాకు తీసుకురావడానికి కృషి చేస్తానని మంత్రి స్పష్టం చేశారు.
పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి మాట్లాడుతూ 20142019 మధ్య కాలంలో నవ్యాంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉర్దూ విశ్వవిద్యాలయాన్ని మంజూరు చేయడం ద్వారా మైనార్టీల విద్యాభివృద్ధికి బలమైన పునాది వేశారని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో పనులు నిలిచిపోయాయని, ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో మళ్లీ ఉత్సాహం వచ్చిందని తెలిపారు.
విశ్వవిద్యాలయానికి అవసరమైన మౌలిక వసతుల కోసం జిల్లా కలెక్టర్ ఫండ్స్ ద్వారా రూ.1 కోటి మంజూరు చేయగా, అందులో రూ.50 లక్షలతో రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. మంత్రి టీజీ భరత్ స్వంత నిధుల నుంచి రూ.1 కోటి విరాళం ప్రకటించడం అభినందనీయమని అన్నారు. ఈ ప్రభుత్వ హయాంలోనే ఉర్దూ యూనివర్శిటీ నిర్మాణాన్ని పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు.
ఓర్వకల్లు ప్రాంతం రాష్ట్రంలోనే కీలక ఇండస్ట్రియల్ హబ్‌గా అభివృద్ధి చెందుతుందని, దీని ద్వారా స్థానిక యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కలుగుతాయని ఎమ్మెల్యే తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఉర్దూ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ షా వలి ఖాన్, పారిశ్రామికవేత్త బి.కె. సింగ్, యూనివర్శిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలల్లో, కళాశాలల్లో 'మహిళా భద్రత' రోడ్డు ప్రమాదాలు,

### సైబర్ క్రైమ్ పై జిల్లా వ్యాప్తంగా అవగాహన

**నంద్యాల క్రైం, జనవరి 30, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా వ్యాప్తంగా అన్ని కళాశాలలో పాఠశాలలలో మహిళా భద్రత సైబర్ క్రైమ్ ఈవ్ టీజింగ్ రహదారి ప్రమాదాలు మాదకద్రవ్యాల దుర్వినియోగం మొదలగు వాటిపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఆదేశాలమేరకు పోలీస్ అధికారులు విస్తృతంగా వారి వారి పోలీస్ స్టేషన్ల పరిధిలోని పాఠశాలలు కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ సమాజంలో మహిళల భద్రత, పోక్సో చట్టం యొక్క ప్రాముఖ్యత గురించి వివరిస్తూ బాలికలు ఎదుర్కొనే మానసిక, శారీరక వేధింపుల పట్ల జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో వివరించారు. అలాగే సైబర్ క్రైమ్, సోషల్ మీడియా దుర్వినియోగం, రోడ్డు ప్రమాదాలు, ఆన్‌లైన్ భద్రత విషయాలపై వారికి విస్తృతమైన అవగాహన కల్పించారు. మొబైల్, సోషల్ మీడియా వేదికల ద్వారా వచ్చే ప్రమాదాలను గుర్తించటం, అనుమానాస్పద లింకులు లేదా అనుచిత సందేశాలు వచ్చినప్పుడు వెంటనే పోలీస్ సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. చిన్న వయస్సులో జరిగే బాల్యవివాహాలు వల్ల కలిగే మానసిక, శారీరక, సామాజిక నష్టాలపై ఉదాహరణలతో వివరించడం జరిగింది. బాలికలు తమ విద్యను పూర్తి చేసుకుని స్వతంత్రంగా ఎదగడం ఎంత ముఖ్యమో వారికి స్పష్టంగా వివరించారు. పోలీస్ అధికారులు సూచించిన రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని



వాటిని ఉల్లంఘించి రోడ్డు ప్రమాదాలకు గురై జీవితం అంధకారం చేసుకోకూడదని అవగాహన కల్పించారు. పోలీస్ విభాగం తరపున మహిళలకు ఎప్పుడు, ఎక్కడ అవసరం అయినా రక్షణ అందించడానికి పోలీసులు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల గురించి వివరించారు. ఇలాంటి ఆపద సమయాల్లో తక్షణ సహాయం కోసం అందుబాటులో ఉన్న ముఖ్యమైన హెల్ప్‌లైన్ నంబర్ల గురించి విద్యార్థులకు వివరించారు. డయల్ 100/112 (అత్యవసర సహాయం), చైల్డ్ లైన్ 1098 (పిల్లల రక్షణ), మహిళ వేధింపులు 1091, సైబర్ నేరాల టోల్ ఫ్రీ 1930, మాదకద్రవ్యాల దుర్వినియోగానికి




సంబంధించి 1972, నంబర్లకు కాల్ చేసి సహాయం పొందవచ్చునని పోలీస్ అధికారులు తెలియజేశారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com